స్థాపితము 1925 అక్షర సం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎన్. నరోత్తమరెడ్డి ఎం,ఏ

సంపుటి 16 * సంచిక 41 | హైద్రాబాద్ | 12-2-63 | మంగళవారం | 4 పేజీలు 7 నయాపైసలు

బొంబాయి రేవుకు నౌకలలో రష్యా మిగువిమానాల చేరిక

బొంబాయి, ఫిబ్రవరి 11: రష్యా ఇవ్వడానికి వాగ్దానం చేసిన పన్నెండు మిగ్ జెట్ ఫైటర్ విమానాల్లో నాలుగు విమానాలు శుక్రవారం యీ నౌకల్లో బొంబాయి పోర్టుకు చేరాయి ఈ విమానాలు మరికొన్ని అనుబంధ పరికరాలూ ఒడెస్సాలో జనవరి 22న నౌకలో ఎక్కించారు. ఎక్కడా ఆగకుండా నేరుగా బొంబాయికి ఆ నౌకలు నేటిరాత్రి చేరాయి.

శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ సంజీవయ్య చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కలిగి అందిన వర్తమానాల ప్రకారం రామచంద్రాపురం భారీ విద్యుత్పరికరాల కర్మాగారం విషయమై మాట్లాడడానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య నేడు కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యాన్ని కలిశారు. రామచంద్రాపురం కర్మాగారం రద్దు చేయబడ లేదని కేంద్ర మంత్రి శ్రీ సంజీవయ్యకు తెలియజేశారు. శ్రీ సుబ్రహ్మణ్యం 14న హైదరాబాదు వెళుతారు. ఈ విషయమై పత్రికా విలేకరులు వాయిన యీ సందర్భంగా అధికారులతో చర్చించి తొలగిస్తారని తెలుస్తున్నది.

మలేసియా ఏర్పడితే మలయాతో యుద్ధం తప్పదట



కర్నూలు పర్యటనలో శిశు వైద్య విభాగాన్ని విస్తరించ చేయడానికి యీ నెల 10న తేదీన శ్రీమతి చిన్న వెంకమ్మ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి 50 వేల రూపాయల చెక్కు సమర్పించారు.

కృష్ణ నీరు మద్రాసుకు ఇవ్వాల్సిందేనట

తమతో చర్చలకు రానున్న కేంద్రమంత్రులపై మద్రాసు ప్రభుత్వం ఒత్తిడి తేగలదట

మద్రాసు, ఫిబ్రవరి 11

గుల్జారీలాల్ నందా నేడు మద్రాసు ముఖ్యమంత్రి కామరాజ్ నాడార్ తో కృష్ణా నదీ జలాల సమస్యపై చర్చించనున్నారు. ఈ చర్చలకు ముందు కృష్ణా నదిలో నీటి పంపిణీ విషయమై మద్రాసు ప్రభుత్వం ఒత్తిడి తేగలదట.

బొంబాయిపద్ద మరోకొత్త కర్మాగారం

భారత బ్రిటన్ దేశాల సహకారం ఫలితం

బొంబాయి, ఫిబ్రవరి 11

బొంబాయికి చేరువలోని చాందివలిలో నెక్ స్కాట్ అండ్ కంపెనీ అనే బ్రిటిష్ సంస్థ నిర్మించిన కొత్త కర్మాగారంలో ఉత్పత్తి త్వరలో ప్రారంభమవుతుంది. టాస్ టైర్ కార్పొరేషన్ లిమిటెడ్ కాలూకు సంస్థలతో వక్ స్కాట్ అండ్ కంపెనీ ఒకటి బొంబాయిలోని ఫోర్డు- ఫోర్డు కాంప్టల్ కంపెనీ సహకారంతో నిర్మించారు ఈ కొత్త ఫ్యాక్టరీని,

కొత్తగా యేర్పడే వారియర్ లిమిటెడ్ నిర్వహణలో కొనాయి లూ, అద్దకం, రసాయనాలూ తయారవుతవి. ఈ కర్మాగారాలలో ఉపయోగకరీలలో తయారయ్యే సరకులకు అమ్మకం ఏజెంట్లుగా అమ్ స్ట్రాంగ్ స్మిల్ లిమిటెడు నియమితులయినారు.

డాక్టరేట్ పొడిగింపు

హైదరాబాదు, ఫిబ్రవరి 11

విశ్వవిద్యాలయం నిర్వహించిన రాఫిల్ టెక్నెట్ కౌంటర్ ఫాయిల్స్ సదస్సు (1963 జనవరి 15వ తేదీ నుండి) రేపటి నుండి ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్ రాఫిల్ టెక్నెట్ డాక్టరేట్ పొడిగించబడింది. ఫతేమైదానంలో ఆరోజు మధ్యాహ్నం యీ డాక్టరు గుర్తు తుంది.

ఆంధ్ర నాటక కళాపరిషత్

పోటీల శాస్త్రీయమైన పరిదర్శనముగా రవీంద్ర భారతిలో 12వ తేదీ ఉదయం 10 గంటలకు డా॥ వి. జి. రెడ్డి, శ్రీమతి సుశీలాబాయి ఫొటోలు ఆవిష్కరించి మరాఠీనాటకం "పేషుతుంగరంగళా" ప్రత్యేకంగా ప్రదర్శింపబడుతుంది. రాత్రి పదిగంటలకు కుటారియంజ నృత్యం, నటరాజ రామకృష్ణ బృందం వారి నృత్య ప్రదర్శనా ఉంటాయి. రాత్రి 12 గంటలకు బహుమతి ప్రదానోత్సవం జరుగుతుంది.

జపాన్ కంపెనీ నుండి 2వేల ట్రక్కుల సప్లయి

ఇండియాతో నిస్సాన్ కంపెనీ ఒప్పందం

టోకియో, ఫిబ్రవరి 11

ఈ సంవత్సరం ఆగస్టుతో ముగియగల ఆరునెలల వ్యవధిలో ఇండియాకు 2 వేల ట్రక్కులను సప్లయి చేసేందుకు ఒప్పందం మీద సంతకాలు చేసినట్లు నిస్సాన్ మోటార్ కంపెనీ నేడు ప్రకటించింది.

ఈ ఒప్పందం ప్రకారం సప్లయి అయ్యే ట్రక్కుల విలువ 14 లక్షల డెబ్బయి లక్షలుంటుంది.

మునుపే భారత ప్రభుత్వముతో ఏర్పాటు చేసుకొన్న ఒప్పందం ప్రకారం నెలకు 250 నిస్సాన్ కారియర్లు సప్లయి అవుతున్నాయనీ యీ కొత్త ఒప్పందంప్రకారం నెలవారీ సప్లయి 280 ట్రక్కులకు పెరుగగలదనీ తెలుపబడింది.

నదీజలాలసమస్యపై నగరంలో చర్చలు

కేంద్రమంత్రి హఫీజ్ మహ్మద్ ఇబ్రహీం రాక

హైదరాబాదు, ఫిబ్ర 11

కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి హఫీజ్ మహ్మద్ ఇబ్రహీం నేటిరాత్రి పెరుసరూరునుండి హైదరాబాదువచ్చారు. ఆయనవెంట డిప్యూటీ మంత్రి శ్రీ అలగేశన్ కూడా ఉన్నారు.

ఇరువురూ రేపటినుండి రెండు దినాలపాటు ముఖ్య మంత్రితో ఇతర మంత్రులతో అధికారులతో గుల్జారీలాల్ నందా నేడు కృష్ణా గోదావరి నదీజలాల సమస్యను గురించి చర్చలు సాగిస్తారు.

ఇండోనీషియా విదేశాంగ మంత్రిసుబాంద్రియోహెచ్చరిక

టంకు అబ్దుల్ రహమాన్ కావాలని విరోధ భావంతో ఉంటున్నాడని ఆరోపణ

జకార్తా, ఫిబ్రవరి 11

మలయా ప్రధాని టంకు అబ్దుల్ రహమాన్ మలేసియా నిర్మాణానికి తన పథకాన్ని అమలుపరిచే పక్షంలో మలయా-ఇండోనీషియాలమధ్య యుద్ధం సంభవించగలదని ఇండోనీషియా విదేశాంగమంత్రి డా. సుబాంద్రియో నేడు హెచ్చరిక చేశాడు. నేడాతడు తనఇంటికి ప్రత్యేకముగా విదేశీ విలేఖరులను రావించి ఈ ప్రకటన చేశాడు.

ఇండోనీషియాపట్ల టంకు అబ్దుల్ రహమాన్ బుద్ధిపూర్వకంగా శత్రుభావము చూపెడుతున్నాడనీ సుకర్నో పాలనకు ఎసరుతేవాలని చూస్తున్నాడనీ డా॥ సుబాంద్రియో ఆరోపించాడు. అటువంటి టంకు నాయకత్వాన మలేసియా స్థాపన జరిగితే పక్షంవంధాలు ఉండడం కష్టమనీ యుద్ధాన్ని నిరోధించడమూ కష్టమేననీ ఆయన అన్నాడు.

బోర్నియో తదితర పరిసర ప్రాంతాలను శత్రుభావంతో ఉంటున్న మలయాలో చేర్చడం మాత్రంలేదు కాబట్టి మలేసియా నిర్మాణాన్ని ఇండోనీషియా ఆమోదించజాలదని డా॥ సుబాంద్రియో స్పష్టపరిచాడు. విరోధభావంతోఉన్న మలయాతో సరిహద్దులు గలిగిఉన్నప్పుడు యుద్ధము ఎలాకప్పుతుందని ఆతడు ప్రశ్నించాడు. యుద్ధం ఎవరూ ప్రకటించకపోయినా పోరాటం తప్పదని ఆయన ప్రస్తావించాడు.

ఇండోనీషియా - నెదర్లాండ్లమధ్య మంచి సంబంధాలే ఉన్నాయనీ త్వరలోనే దౌత్యసంబంధాలు ఏర్పాటవుతాయనీకూడా డా॥ సుబాంద్రియో అన్నాడు.

ప్రతాపరెడ్డి హత్య కేసులో ముగ్గురు అరెస్టు

నల్లగొండ, ఫిబ్ర 11

సూర్యాపేట తాలూకా వెంపటి గ్రామంలో గతనెల 26న జరిగిన ప్రతాపరెడ్డి హత్య సందర్భంలో డి. రామిరెడ్డి ప్రముఖ కమ్యూనిస్టు మరియు అతనిసహచరులు 9 గురు అరెస్టు అయ్యారని హత్యకు సరంజామమున్న మరికొందరిని పోలీసువారు గాలిస్తున్నట్లు తెలుస్తున్నది.

ప్రతాపరెడ్డి హత్యజరిగిన ప్రదేశానికి జిల్లా కాంగ్రెసుకు చెందిన శ్రీ కె. రాంకిష్టారెడ్డి శ్రీ జి.యస్. రెడ్డి వీ. తిరుమలరావు ప్రభృతులు ఇటీవల వెళ్ళి పరిశీలించారు. ఈనెల 4వ తేదీన ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొట్టిపాటి బ్రహ్మయ్య రాష్ట్ర ప్రదాకార్యదర్శి పి. తిరుమలరావు పై ప్రదేశానికి వెళ్ళి స్వయంగా పరిస్థితులు పరిశీలించి. జిల్లాలో ఈలాంటి హత్యలు పెరిగిపోతున్నందుకు ఆందోళనను వెల్లడించారు

ఖడక్ వాసలా రక్షణ పరిషత్తు నిబంధనలకు కట్టుబడిన గ్రీసురాజు

పూనా, ఫిబ్రవరి 11

భారత పర్యటనలో నేడు తొలిసారిగా గ్రీసు రాజు పాల్, రాణి ఫ్రెడరిక్ లు విడివిడిగా భోజనాలు చేయాల్సి వచ్చింది.

నేడు వారు ఖడక్ వాసలాలోని భారత జాతీయ రక్షణ పరిషత్తును సందర్శించినప్పుడు పరిషత్తు నిబంధనల ప్రకారం పరిషత్తు ఆవరణలో ఆఫీసర్ కేడెట్లతోపాటు స్త్రీలువిరిదుల్లో పాల్గొనాదన్న నిబంధన ఉన్నందున గ్రీసు రాజు మాత్రం అందరితో విందుకుదిచినా రాణి తదితర స్త్రీలు కమాండర్ ఇంటి ప్రత్యేకంగా భోజనాలు చేయవలసి వచ్చింది.

నగరానికి మలయా సాంస్కృతిక ప్రతినిధి వర్గం రాక

హైదరాబాదు, ఫిబ్ర 11

మలయా ఫెడరేషన్నుండి 12 మంది పట్టుబుగల సాంస్కృతిక ప్రతినిధివర్గం ఈవేళ రైలులో కలకత్తా నుండి నగరానికివచ్చింది. వీరిలో విద్యావేత్తలు, జర్నలిస్టులు, కవులు, నవలా కారులు, సంగీతజ్ఞులు, చిత్రకారులు ఉన్నారు.

నేడీ మలయా సాంస్కృతిక ప్రతినిధి వాదం ఉస్మానియా యూనివర్సిటీ, సాలార్జంగ్ మ్యూజియం, చార్మినార్, మక్కామసీదు మున్నగునవి సందర్శించారు. ముఖ్యమంత్రిని కలిశారు. సాయంత్రం వారు ఆలిండియా రేడియో కేంద్రానికికూడా వెళ్లారు.

రేపు మధ్యాహ్నం సమాచార మంత్రి శ్రీ పి. వి నరసింహారావు ఈ ప్రతినిధి వర్గానికి విందు చేస్తున్నారు. రవీంద్రభారతిలో జరుగుతున్న ఆంధ్రనాటక కళాపరిషత్తు నాటకపోటీ కార్యక్రమాల నిర్వాహకులు రేపు సాయంత్రం వారిని ఆహ్వానిస్తున్నారుకూడా,

ఈ ప్రతినిధివర్గం 18న మద్రాసు వెళ్తుంది

నూతన ఇరాక్ ప్రభుత్వానికి పరిగణన

బగ్దాద్, ఫిబ్రవరి 11

పశ్చిమ జర్మనీ, ఇరాన్, బ్రిటన్, అమెరికా, పాకిస్తాన్, టర్కీ, లెబనాన్ దేశాలు నూతన ఇరాక్ ప్రభుత్వాన్ని గుర్తించాయి.

వ్యోమరక్షా కవచ పథకం పైకమ్యూనిస్టు పార్టీవారి ఆందోళన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

ఇండియాకు పాశ్చాత్య ఆయుధాలు - ముఖ్యంగా దేశ వైమానిక శాఖ రక్షణాయుధాల - సప్లయిగామ నిర్ధారింపబడినట్లు తెలుస్తున్నవరకు భారత తటస్థనీతికి అనుగుణంగా లేదని ఆందోళన వ్యక్తపరుస్తూ ప్రజల మనస్సుల్లో యేర్పడిన సందేహాన్ని ప్రభుత్వం తొలగించడానికిస్పష్టీకరించాల్సిందిగా భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయమండలి నేడు ఒక తీర్మానం చేసింది.

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ మండలి 8 దినాల సమావేశం జరుపుతున్నది.

పాశ్చాత్య ఆయుధాల సప్లయిపరుల వ్యవహారంలో పార్టీదృక్పథాన్ని వివులపరిచి ప్రభుత్వంనుండి వివరణను పొందే నిమిత్తం అధ్యక్షుడు శ్రీ డాంగే నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గాన్ని ప్రధాని శ్రీ నెహ్రూవద్దకు పంపడానికి కూడా నిర్ణయించబడింది.

అమెరికా సహాయం ఆపివేయబడుతున్న పరిస్థితుల్లో నూతనపరిశ్రమను జాతీయం చేయడానికి నిర్ణయించిన సింహళ ప్రభుత్వ వైఖరినిఅభినందిస్తూ భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయమండలి మరోతీర్మానంచేసింది. ఇండియా స్నేహ రాజ్యంగా తటస్థ అఫ్ఘేషియా రాజ్యంగా సింహళంవిధానాన్ని అన్ని ఆఫ్రేషియా రాజ్యాలూ అలవరచాలని యీ తీర్మానములో కోరబడింది.

విదేశీ వైమానిక దళాల మండి భారతదేశానికి "వ్యోమరక్షాకవచం" సప్లయి చేయబడుతుందన్న వార్తల వల్ల కమ్యూనిస్టుపార్టీ జాతీయమండలి ఆందోళన వ్యక్తపరిచింది. ఈ వ్యోమరక్షాకవచం పథకం ప్రకారం భారత్ విమానాశ్రయాల్లో నేతగునిర్మాణాలు జరిగి వాటిని విదేశీ పైలట్లు, టెక్నీషియన్ లే నిర్వహిస్తారని తెలుస్తున్నదనీ అండమాన్, నికోబార్ దీవుల్లో విదేశీ విమాన స్థావరాలు లేదా విమాన వాహకనౌకలు ఉంచడానికి అనుమతి అడిగినట్లు తెలుస్తున్నదనీ యీ తీర్మానంలో ప్రస్తావించబడింది: ఇలా విదేశీ స్థావరాల యేర్పాటుకు అంగీకరిస్తే ఇండియా ఏదోవిధంగా సైనిక ఒప్పందాలకు దిగజారగ బడినట్లేవని కమ్యూనిస్టు పార్టీ జాతీయమండలి ఆందోళన చెందుతున్నది.

భారత కమ్యూనిస్టుపార్టీ సంగ్రహ చరిత్రరచనకు నేడొకకమిటీఏర్పాటు చేయబడింది సూడా. డాంగే, పరిబూ ద్రిపాద్, జోషి, తారిమిలున్న యీ కమిటీ ఆరువెల్లో చరిత్ర రచించాలి. ప్రెడ్ యూనియన్లు, కిసాన్ ఉద్యమం, సాహిత్య ప్రచురణ విభాగాల్లో పార్టీ కృషి విశ్వహిందైనురోమూడు కమిటీలను వేశారు.

ఇండియా- చైనాలిక సంప్రదింపులకు దిగగలవని విశ్వాసం

లండన్లో, ఫిబ్రవరి 11

లండన్లో ప్రతిపాదనలకు ఇప్పుడు ఉభయ దేశాలూ సిద్ధాంతరీత్యా ఆమోదాన్ని తెలిపినందున ఇండియా చైనాలు యుద్ధ సరిహద్దు వివాద పరిష్కారానికి సమావేశం కావడము సాధ్యం కాగలదని సింహళ ప్రధాన మంత్రిణి శ్రీమతి సిరిమావో బండారు నాయకే తన విశ్వాసాన్ని నేడు ప్రకటించింది.

ఇండియా- చైనాల నాయకుల రాజనీతిజ్ఞతవల్ల యిప్పుడు సరిహద్దు వివాదపరిష్కారానికిమార్గం సుగమం కావడమేకాక ఉభయదేశాల ప్రాచీన స్నేహ బంధాల పునరుద్ధరణ కూడా సాధ్యమన్న విషయం నిస్సందేహమని విస్తున్నదని శ్రీమతి సిరిమావో తెలిపింది.

ప్రపంచంలో శాంతిపోషణకు ఆమె కాంక్షిస్తున్న కృషిని అభినందిస్తూ సింహళ శాంతి మండలి నేడు సన్మానసభ జరిపినప్పుడు మాట్లాడుతూ శ్రీమతిసిరిమావో విశ్వాసాన్ని ప్రకటించింది. క్యూబాకాయకారి, అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి కూడా ప్రసంగించారు. సన్మాన సభకు భారత హైకమిషనర్ రస్యా, చైనాల రాయబారులు హాజరయినారు.

జోగిపేట, ఫిబ్రవరి 11

యిక్కడికి 2 మైళ్ళదూరములో నున్న డాకూరు గ్రామములో జనవరి ఆఖరువారములో మౌలాలి అనే ఒక ప్రసిద్ధిగాంచిన పీరును కొరగలించినారు, కొంత వెండి, బంగారంగూడా పోయినట్లు తెలుస్తున్నది.

ఇట్టి పీరును తిలకించటానికి మెదకు జిల్లానుండేగాక అనేక నగరాలనుండి తిలకించటానికి మొక్కులు చెల్లించడానికి వేలాది ప్రజలతో వత్తురు, భారీ ఉత్సవము జరుగును. జోగిపేట పోలీసు కొంతమంది అనుమానస్తులను పట్టి దర్యాప్తు చేయుచున్నారు.

(మా. వి.)

చిక్కు లేదురైనా పరిష్కార కాంక్ష

కాశ్మీర్ చర్చల్లో ఉభయ ప్రభుత్వాల వైఖరిపై సర్దార్ స్వర్ణసింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 11

కరాచీ చర్చల్లో ఇండియా-పాకిస్తాన్ ప్రతినిధివర్గాలమధ్య గట్టిచిక్కులే సంభవించాయనీ అయితాకాశ్మీర్ సమస్య న్యాయబద్ధంగా గౌరవప్రదముగా పరిష్కారం కావడానికి ఇరుపక్షాలూ అంగీకరించాయని భారత ప్రతినిధివర్గ నాయకుడు సర్దార్ స్వర్ణ సింగ్ పేర్కొన్నారు.

సర్దార్ స్వర్ణసింగ్ తన ప్రతినిధివర్గ సభ్యులతోపాటు ప్రత్యేకవిమానంలో నేడు కరాచీనుండి తిరిగి వచ్చారు.

చర్చల్లో ఏర్పడుతున్న చిక్కులు ఎలా ఉన్నప్పటికీ సమస్య శాంతియుత స్నేహపద్ధతులపై అంగీకార యోగ్యమయిన పరిష్కారానికి దారితీసేట్లు అన్ని అవకాశాలూ అలోచించడానికి ఉభయప్రభుత్వాలూ కుతూహలంవెల్లడిస్తున్నాయని సర్దార్ స్వర్ణసింగు విలేఖరులతో అన్నారు.

ఈసారిచర్చలు కలకత్తాలో జరగడంలో సమయిపాలు ప్రాముఖ్యంఉందా అన్నదా అన్న ప్రశ్నకాయన పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుడు భూట్టో ఢాకాలో జరిగే పాక్ పార్లమెంటు సమావేశాలకు హాజరు కావలసిఉన్నందున కలకత్తా అనువయిన ప్రదేశమని ఎన్నుకోబడిందన్నారు.

వైద్య కళాశాలల అభివృద్ధికి కేంద్ర పథకం

ప్రతి కొత్తవిద్యార్థికి రాష్ట్రాలకు ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

ప్రస్తుతరూపాన్న వైద్య కళాశాలలలో ఎక్కువమంది విద్యార్థులను ప్రవేశపెట్టుకొనగలందులకుగాను రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక సహాయాన్ని అందజేయటానికై కేంద్రఆరోగ్య మంత్రిత్వశాఖ ఒక పథకాన్ని ఆమోదించింది. ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో డాక్టర్ల కొరతను ఉపశమనానికై వైద్య విద్యను పెంపొందించే కార్యక్రమంలో ఈపథకం ఒకభాగమైవుంది.

ప్రస్తుత కోటాకుమించి ప్రవేశపెట్టుకొనే ప్రతి విద్యార్థికి ఆవృత్తరీతాని ఖర్చుకింద రూ 15,000 ఆవృతమయే ఖర్చుకింద సంవత్సరానికి యి. 3000 కేంద్రప్రభుత్వం యిస్తుంది. ఈ పథకంకింద ఈ డబ్బు రాష్ట్ర ప్రణాళిక పరిమితికి అదనంగా యివ్వబడుతుంది. ప్రస్తుతం దేశంలో 71 వైద్య కళాశాలలు వున్నాయి. వీటిలో 7000 మంది విద్యార్థులున్నారు. ప్రస్తుతము యివ్వబడుతున్న ఈ ఆర్థిక సహాయములో యిప్పుడున్న కళాశాలలలో 1963-64 విద్యాసంవత్సరంలో అదనముగా మరి 3000 మంది విద్యార్థులను ప్రవేశపెట్టుకోవీలౌతుంది.

చిత్తూరు నెల్లూరు జిల్లాలలో కూడా బియ్యం సేకరణ

పరిశీలిస్తామని ఆలోచిస్తుందని వ్యవసాయ మంత్రి వివరణ

విజయవాడ, ఫిబ్రవరి 11

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లోని ఏడు జిల్లాలలో సాగుతున్న బియ్యం సేకరణను చిత్తూరు నెల్లూరు జిల్లాలకు గూడా విస్తరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఈ విషయమై ఒకటి రెండు రోజులలోగా తుది నిర్ణయం తీసుకోబడుతుందని రాష్ట్ర వ్యవసాయ మంత్రి ఎ. బలరామిరెడ్డి తెలిపారు.

జిల్లా వ్యవసాయశాఖ ఇచ్చట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ శ్రీ బలరామిరెడ్డి పై రెండు జిల్లాల రైతులు తమ ప్రాంతాలలో ధాన్యాన్ని సేకరించుటని ప్రభుత్వాన్ని కోరారని చెప్పారు.



నెల్లూరులో ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రభుత్వ హెడ్ క్వార్టర్సు ఆవరణలో 7వ తేదీన విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో శంకుస్థాపన జరిపారు.

విజయ చిహ్నాలను ధరించండి!

మోటారు బండ్లకు, కార్లకు "V" చిహ్నాలు ఇప్పుడు రవాణా అధికారులవద్ద లభిస్తాయి.

కార్లకు:- రూ. 10-00 మాత్రమే

బస్సులు, లారీలకు: రూ. 25-00 మాత్రమే

మీ జిల్లా కోసం రవాణా కమీషనర్ను కాని, ఇతర రవాణా అధికారులను కాని కలవండి.

మీ విజయ కాంతను మీ కార్ల ద్వారా ప్రదర్శించండి!

వ. పొ. సం. కా. అం. ప్ర.

కొత్త వార్తా చిత్రాల డాక్యుమెంటరీలు

బొంబాయి, ఫిబ్ర 11

ఫిబ్రవరి 8న దేశవ్యాప్తంగా విడుదల అయిన వార్తాచిత్రాలలో ఢిల్లీలో రాజఘాట్‌వద్ద జరిగిన మృతవీరుల సంస్మరణోత్సవాన్ని చూడవచ్చును.

కాంబోడియా అధివతి రాజుమారుఖునరోడమ్ సిహనౌక్ రాష్ట్రపతి మంత్రితో ఇండోనీషియా విదేశాంగ మంత్రి సమావేశం, "శాస్త్రవిజ్ఞానం-అమెరికా" అనే పేరుతో విశ్వవిద్యాలయ ఆవరణలో జరిగిన ప్రదర్శనం, వ్యవసాయఅభివృద్ధి నిమిత్తం గామీణ వ్యవస్థ, సైనిక దళం పెంపుదల మొదలయిన వాటికి సంబంధించిన దృశ్యాలు ఇందులో ఉన్నాయి.

విద్యుత్తు వాడకంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూతీసినఒక డాక్యుమెంటరీ చిత్రం కూడా ఫిబ్రవరి 8న దేశవ్యాప్తంగా విడుదల అయింది.

"స్వార్థంలేనిదే సేవముఖ్యం" అనే పేరుతో తీసిన ఒక చిత్రములో మన సైనికుల నిస్వార్థ కృషి వివరించబడింది.

కరువు బాధితులు వచ్చినప్పుడు, వరదలు వచ్చినప్పుడు మన సైనికులు పాంతప్రజలకు తోడ్పడుతూవుండడమే కాకుండా, యిప్పుడు దేశసంఘటనకు మిత్రత్వం పాటిస్తున్నారు.

పొలాలలోనూ, ఫ్యాక్టరీలలోనూ పని లు యింకా క్కువగా పాటుపడి ఉత్పత్తిని పెంపొందించి తద్వారా సాయుధసైన్యాలకు అండదండ నందజేయాలని యీ చిత్రము ఉద్బోధిస్తున్నది.

ఈ ఫిల్ము కూడా ఫిబ్రవరి 8నవిడుదల అయింది.

అన్వతంత్ర దేశాల ప్రజోపయోగాలు

ఆఫ్రికా ఆసియా దేశాలు

మద్దతు ఇవ్వాలని తీర్మానం

మోషి, ఫిబ్రవరి 11

ఇంకా స్వాతంత్ర్యంకొరకు పోరాడుతున్న దేశాల ప్రజలకు సైనిక ఆర్థిక సైనిక సహాయాన్ని ఇవ్వాలనిఆఫ్రికా ఆసియా రాజ్యాలు శిక్షణ సౌకర్యాల కల్పించాలని ఆఫ్రికా ఆసియా ప్రజల సంఘటన మహాసభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ తీర్మానంలో స్వతంత్ర ఆఫ్రికా ఆసియా రాజ్యాలు స్వాతంత్ర్యము కొరకు పోరాడే దేశాల ప్రజల ఉద్యమాలకు బలాన్ని యివ్వాలని అక్కడి జాతీయ తదితర సంస్థలకు శిక్షణసౌకర్యాల కల్పించాలని కోరబడింది.

18 కమ్యూనిటీ రేడియో సెట్లు

మహబూబ్‌నగర్ జిల్లా

గ్రామాలలో యేర్పాటు

(స్వ.వి)

మహబూబ్‌నగర్, ఫిబ్ర 11

మహబూబ్‌నగర్ జిల్లాలోని యీ సంవత్సరంలో కొత్తగా కమ్యూనిటీ రేడియో సెట్లు యేర్పాటు చేయబడ్డాయి; వాటి పేర్లు యి : మామిడిపల్లి, కాన్నికల్, గుంటూరు, యెల్లికల్, రాయచూరు, కొల్లంపల్లి, కడుకుంట్ల, పెద్దచింతకుంట, శింగోటం, చౌలపల్లి, పిల్లంపల్లి, ఎదిర కుమ్మొండ, గుడిపల్లి, పిరిపురం, రేగల్లి, కంబళ్ళపురం, కర్వెన మొదలైన గ్రామాలు.

12 వ సంయుక్త వారంలో

ప్రతిపాట ప్రేక్షకులమై మంచించును

వినోద చిత్రములో పేరెన్నికగన్న

మహోజ్జ్వల చిత్రం

ప్రొఫెసర్

తా: మమ్మికపూర్, కల్పన, లలితాపవార్.

సంగీతం: శంకర్ జైకిషన్

దర్శకత్వం: లేఖ్ టాండన్

రాయల్ - హైదరాబాద్

నటరాజ్ - (సికింద్రాబాద్)

ఆటలు: 2-30, 7-30, 10-30.

—మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

శుభకృత్ సం॥ మాఘ బ॥ తదియ
రా 2-41 ఉ 6 ఉ 10-27
రా వ 7-49 మొ: 9-33 వరకు
(శాలివాహన శకము: 28-11-1884)
12-2-1968 మంగళవారము

"జనములు దను నవమానించిన నిందించినను మాఱు నేయక సైరించిన శాంతాత్ముండు వారల మునుచేసిన యట్టి సుకృతముల నాచికొనున్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

12 ఫిబ్రవరి 1968

మంగళ వారము

ఆసియా-ఆఫ్రికా సమైక్యత

—(0)—

విదేశపరిపాలననుండి విమోచన పొంది ప్రతిదేశము స్వతంత్రమై, స్వయంపరిపాలనను కలిగియుండవలెను ఆదర్శము కొంతకాలము ఆసియా-ఆఫ్రికా దేశాలను దగ్గరకు తీసుకొని వచ్చినది. ఆసియా - ఆఫ్రికా ఖండమునందలి పలుస దేశాల స్వాతంత్ర్యోద్యమాలన్నింటిని భారతదేశము బలపరచినది. ఇండోనీషియా మొదలైన దేశాల స్వాతంత్ర్య ప్రాప్తికి భారత దేశము అద్వితీయమైన కృషి గావించినది. కాని క్రమక్రమముగా యీ దేశాలు స్వాతంత్ర్యముపొందుటలో ఆసియా-ఆఫ్రికాదేశాల సమైక్యతసడలిపోవుచున్నట్లుకన్పించుచున్నది. ఎందుకనగా ప్రతిదేశము తన స్వంత ప్రయోజనాల దృష్ట్యా అన్ని సమస్యలను ఆలోచించుట జరుగుచున్నది. ఇటువంటి పరిస్థితులలో కుష్కమైన నినాదాలు కార్య సాధనకు ఉపకరించజాలవు.

ఆసియా ఖండములో చైనా దుష్టశక్తి ఒకనూతన సామ్రాజ్యతత్వానికి ప్రాతినిధ్యమువహించుచున్నది. టిబెటును కబళించిన దుష్టశక్తి తన సైనికబలముతో పొరుగుదేశాల పొలిమేరలను ఆక్రమించుటకు ప్రయత్నించుచున్నది. చైనా రాక్షసశక్తి ఆసియా-ఆఫ్రికా దేశాలలో కొంత భీతావహము కలిగించుచున్న నిదర్శనాలు కన్పించుచున్నవి. ఈ భయము ఆసియా-ఆఫ్రికా దేశాల సమైక్యతను శుష్కమైననినాదముగా చేయుచున్నది. చైనా, భారత దేశపు పొలిమేరల మీద దురాక్రమణ గావించినప్పుడు కొన్ని ఆసియా-ఆఫ్రికా దేశాలు ప్రకటించిన వైఖరివలన ఆసియా-ఆఫ్రికా సమైక్యత అర్థరహితమైన నినాదమని ఋజువగుచున్నది. సామ్రాజ్యతత్వపూరితమైన దుష్టశక్తి యే ఖండమునందు విజృంభించి నప్పటికిని దానిని ఖండించి తీరవలసినదే. ఈ సత్యమును కొన్ని దేశాలు గుర్తించకపోవుట దురదృష్టకరమైన సంఘటన. ఈ సంగతులను గమనించినప్పుడు ఐరోపా ఖండించి ఆసియాను కన్నులు మూసికొని భూమించుట సరియైన పద్ధతికాదని స్పష్టము కాగలదు. సైనికశక్తిని విశ్వసించి సామ్రాజ్య తత్వముతో పరదేశాలను కబళించు దుష్టశక్తులు యెక్కడనున్నను వానిని నిరోధించుటకు కృషి జరుగవలెను. ఈ కృషి ప్రధాన లక్ష్యముగా గలిగిన దేశాల సమైక్యతయే యీనాటి ముఖ్య ఆవశ్యకతయై యున్నది.

టాంగనీకాలో జరిగిన ఆసియా-ఆఫ్రికా దేశాల సమావేశ ధోరణిగూడ స్పష్టమైన లక్ష్యములేని, మరియు సామ్రాజ్యతత్వమును వ్యతిరేకించని ఆసియా-ఆఫ్రికా సమైక్యత వ్యర్థమైన నినాదమని స్పష్టముగావించినది. చైనా దురాక్రమణనుగూర్చిపర్యాలనవచ్చినప్పుడు కొన్ని దేశాలు ఒక విధమైన జంకును ప్రదర్శించినవి. మరి కొన్ని దేశాలు భారత దేశము మీద పగతీర్చుకొను స్వభావమును ప్రదర్శించినవి. ఈ విధమైన ధోరణులు ఆసియా-ఆఫ్రికా సమైక్యతకు గొడ్డలిపెట్టులు. తుట్టతుదకు ఈజిప్టు, టాంగనీకావటి దేశాలు చిత్తశుద్ధితో, లక్ష్యశుద్ధితో చేసిన కృషి ఫలించి భారత దేశము చేసిన ప్రతిపాదన యేకగ్రీవముగా అంగీకరించబడి నప్పటికిని యికముందు లక్ష్యశుద్ధిలేని ఆసియా-ఆఫ్రికా సమైక్యత వర్ధిల్లజాలదని నిస్సంశయముగా చెప్పవచ్చును. కొలంబో సమావేశములో ఈజిప్టు ప్రతినిధి స్పష్టీకరించినట్లుగా సైనిక శక్తితో సాధించిన దురాక్రమణ లాభాలను యేరాజ్యము గూడ పొందగూడదను అకుంఠితవిశ్వాసము కలిగినదేశాల మధ్యనే సమైక్యత సాధ్యము కాగలదు. అటువంటిదేశాలు ఐరోపాఖండములో నున్నప్పటికిని వానిసహకారము సంపూర్ణముగా స్వీకరించవలసినదే. ఈ విశ్వాసము లేని రాజ్యాలు ఆసియా ఖండమునకు చెందినప్పటికిని వానితో పొత్తు సాధ్యము కాజాలదు. అందుచేత యేకాళయబద్ధమైన రాజ్యాలమధ్యనే ప్రపంచ రాజకీయ రంగములో సంపూర్ణ సహకారము సాధ్యము కాగలదు. పంచరాజకీయ వ్యవస్థలో యీ దృష్టితో సత్వర భవిష్యత్తునందు ముఖ్యమైన పరివర్తనలు కలుగగలవని స్పష్టముగా గోచరించుచున్నది.

పొమర్రులో కవిరాజు వర్ధంతి

పొమర్రు, ఫిబ్రవరి 11

భారతీసమితి ఆధ్వర్యమున ఇటీవల శ్రీ దత్తాత్రేయ విద్యాలయములో కవి రాజు త్రిపురనేని రామస్వామి చౌదరిగారి వర్ధంత్యుత్సవము జరిగింది సభకు శ్రీ టి విరాంజనేయులు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు కోగంటి దుర్గాప్రసాద్, అర్జునరావు చాగంటి శరభయ్యగారు రామస్వామి చౌదరిగారి భాషాసేవను గొనియాడి జోహారులర్పించారు.

నగర కార్పొరేషన్‌లో తెలుగుకు గల ప్రాధాన్యం

తెలుగురాని అధికార్లవల్ల జరుగుతున్న నష్టం

హైదరాబాద్, ఫిబ్రవరి 11.

హైదరాబాద్ తెలుగు రాష్ట్రమునకు రాజధాని ఇచటి కార్పొరేషన్ హైదరాబాదుకు ప్రాతినిధ్యం వహిస్తుంది. అట్టి కార్పొరేషన్‌లో తెలుగుకు ఏమాత్రము ప్రాముఖ్యత లేకపోవడం శోచనీయమైన విషయము. ఈ మధ్యన ప్రభుత్వంవారు కొందరు తెలుగు తెలిసిన అధికారులను నియమించారంటే, ప్రభుత్వం అరలు విషయాలు గ్రహించినట్లే అర్థమగుతుంది. కార్పొరేషన్‌లో కొంత మంది అధికార్ల ఉద్యోగాలు మనబలంవలన ఉన్నాయి. వారు ఇక్కడపుట్టి, ఇక్కడనే విరమించేట్టు కనబడుచున్నది. వారికి మార్పుడం ప్రభుత్వమునకు చేతకాకపడలేదు. అందువల్ల రాజధాని నగరము జనాభాలో అత్యధిక సంఖ్యాకులైన తెలుగువారికి ఇబ్బంది కలుగడం అట్లుండగా వ్రేళ్ళు సాచుకపోయిన వీరవల్ల అవినీతికూడ విపరీతంగా పెరిగిపోతున్నది.

ముఖ్యంగా గమనించవలసిన విషయమేమంటే సమావేశాలు మున్నగు వాటి సభా చర్యలు, 1957 వరకు ఉర్దూ భాషలో ఉండేవి. శ్రీ కె. వి. నర్సింహారావుగారు ఎంత ప్రయత్నించినను అధికార్లు తెలుగును రానివ్వకుండా దేయుటకు విశ్వ ప్రయత్నాలు చేశారు. ఎట్టికేలకు తెలుగులో 1958 నుంచి సభా చర్యలు ప్రారంభమైనట్లు కనపడుతున్నది. ఆ తర్వాత ఉభయ కార్పొరేషన్ల విలీనీకరణవల్ల తెలుగుకు ప్రాధాన్యత ఇవ్వక తప్పిందికాదు. దానిని సహితము అడ్డుటకు అధికార్లు విపరీతంగా ప్రయత్నించినట్లు కనపడుతుంది మొత్తంపై పరిస్థితము సమావేశములకు సంబంధించిన పూర్తి వరకు తెలుగులో కూడ జరుగుచున్నది. అందుకు ప్రత్యేకమైన సిబ్బంది కూడ ఉన్నట్లు తెలియవచ్చింది.

విచిత్రమైన విషయమేమనగా ఈ తెలుగు వ్యవహారాలు చూచు అధికారికి తెలుగు అక్షరములు కూడ రావని తెలియవచ్చింది. ఇది అతి విచిత్ర విషయము. ఆంధ్రప్రదేశ్ రాజ్యములో ఆపద వినెకగిన తెలుగు వచ్చిన అధికారి లేకపోవడం శోచనీయం. ప్రభుత్వము తెలుగును అమల్లోకి తేవడంలో ప్రథమ సోపానము కావచ్చును.

కరతుకట్టిన అధికారులను 1020 సంవత్సరాలనుండి ఎందుకు ఉంచుచున్నదో అర్థం కావడంలేదు. నగరపాలక సంస్థ పరిపాలన అవినీతికి, అలస్యానికి ప్రఖ్యాతి చెందిందని జగద్విదితము. ఇది ప్రభుత్వానికి తెలియదా? తెలియియున్నకున్నదా? అధికారులను ఒక్కచోటనే ఇంతకాలము ఉంచిన పరిపాలనా సామర్థ్యము ఎట్లు పెరుగునో తెలియదు.

(న్య. వి.)

చైనా-టిబెట్ రైలు మార్గం

మిగతా సగభాగం నిర్మాణం ప్రారంభం

డార్జిలింగ్, ఫిబ్రవరి 11

చైనా-టిబెట్ రైలు మార్గములో మిగతా సగభాగాన్ని చైనీయులు వేస్తున్నారని ఇక్కడికి వచ్చిన టిబెట్ కాందిశీకులు తెలుపుతున్నారు.

ఈ రైల్వేలైను వేయుమైళ్ళ పొడవుది. ఇది లాసానుండి చైనా లోని కాన్సు రాష్ట్రంలోగలలాంచోవరకలుపుతుంది. తూర్పు టిబెట్‌లోని బామ్‌డోనుండాఈ రైలుమార్గము వెళ్ళుతుంది. 1960లో చైనీయులు ఈ రైలుమార్గాన్ని వేయ ప్రారంభించారు. యిది గత సంవత్సరం మే నెలలోనే పూర్తి కావలసిఉండెనుకాని భారతదేశంతో యుద్ధానికి సన్నాహాలు చేయడంలో రైలు ఈ రైలుమార్గాన్ని వేసేపని ఆలస్యమైనదని అగర్వాల్ ప్రదర్శనలు జరుపబోవడం విచారకరమైన విషయమన్నారు ముఖ్యమంత్రి. ఇట్టిప్రదర్శనలు జరుపరాదని కోరారు

రామచంద్రాపురం ప్రాజెక్టు ఆపబడదని ప్రధాని హామీ

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వెల్లడి

హైదరాబాదు, ఫిబ్రవరి 11

రామచంద్రపురంలోనిర్మించే కారిడ్యుత్ పరికరాల కర్మాగారము గూర్చి కేంద్ర ఉక్కుకారిపరిశ్రమల మంత్రి సి. సుబ్రహ్మణ్యము హామీ ఇవ్వడమే కాక ప్రధాని నెహ్రూ గూడా తమకు ఈ ప్రాజెక్టు నిర్మాణము నిర్ణీత కార్యక్రమాన్ని అనుసరించి కొనసాగగలదని తెలిపినట్లుఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిసీనిలంవంటి రెడ్డి పకటించారు.

ముఖ్యమంత్రి శాసనసభ్యుల్ల క్రితం కర్నూలు నుండి ఈ ప్రాజెక్టు విషయమై ప్రధాని నెహ్రూకు లేఖ వ్రాశామని దానికి వెంటనే సమాధానమిచ్చారని అందు ప్రాజెక్టునిర్మాణము ఆపబడదని నిర్ణీతకార్యక్రమాన్ని అనుసరించి కొనసాగుతుందని హామీ ఇచ్చారని తెలిపారు-

రామచంద్రపురంప్రాజెక్టును నిలిపివేస్తారని ప్రచారమైనవార్తను ఆధారముగా తీసుకొని ఆంధ్రప్రదేశ్ శ్రేణియానిపను శాంగ్రెస్ ప్రదర్శనలు జరుపబోవడం విచారకరమైన విషయమన్నారు ముఖ్యమంత్రి. ఇట్టిప్రదర్శనలు జరుపరాదని కోరారు

124 గ్యాలన్లఆల్కహాల్ పట్టుబడి

నిజామాబాదు ఆల్కహాల్ ఫ్యాక్టరీనుంచి తరలిస్తుండగా

హైదరాబాదు, ఫిబ్ర 11

నిజామాబాదులోని ఆల్కహాల్ ఫ్యాక్టరీనుంచి గత గురువారమునాడు సుమారు 124 గ్యాలన్ల ఆల్కహాల్‌ను అక్రమంగా ఫ్యాక్టరీ ఆవరణ నుంచి చేరవేస్తుండగా యిమ్యాయింగ్ గుమాస్తా పహారాయంతో పట్టుకోవటము జరిగింది. హైదరాబాదులో నిషేధపార్టీకి ఆల్కహాల్‌ను యీ ఫ్యాక్టరీనిపరభరా చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఆపార్టీకి అవసరమైన ఆల్కహాల్ కోటా తూకము వేయబడింది. దానికి అదనముగా ఈ 124 గ్యాలన్ల ఆల్కహాల్‌ను కూడ కలుపబడింది. గుమాస్తాకు తూకము విషయములో అనుమానంకలిగి దానిని గురించి ఫ్యాక్టరీ నిర్వహణాధికారికి నివేదించగా వారుకు మరల తూకము చేయవలసిందని ఆదేశించటం జరిగింది. ఆల్కహాల్‌ను మరల తూకం చేయుట వల్ల అవసరకోటాకు మించి 124 గ్యాలన్‌లు వున్నట్లు తేలగానే ప్రాథమిక విచారణజరిగినమీదటఫ్యాక్టరీలో ఒక గుమాస్తాను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సస్పెండ్ చేసి యీ సంఘటనను గురించి దర్యాప్తు జరుపుతున్నట్లు చెప్పబడుచున్నది.

(ఎ. ఎస్. ఎస్)

ఇరాన్ నూనె ఎగుమతుల స్తంభన

ఇరాక్ సరిహద్దుల మూసివేత ప్రభావం

తెహరాన్, ఫిబ్రవరి 11

ఇరాక్ విప్లవం కారణంగా అబదాన్ రేవు వద్ద ఒక్కదానిలో 20 వేల టన్నుల శుద్ధి చేయబడిన తైలం గల మూడు ఆయిల్ టాంకర్లు అవబడినవి ఇంకొన్నాళ్లు సామానుపోకలు కుర్రమ్‌షహర్ వద్ద అవబడినవి. మరో పన్నెండు టాంకర్లు సామానుపోకలు పాతెల్ అరబ్ వద్ద ప్రవేశానికై వేచి ఉన్నాయి.

ఇరాక్ ఇటీవలి విప్లవ సందర్భంగా తన సరిహద్దులు మూసివేయడం వల్ల ఇరాక్ నూనె ఎగుమతికి అవరోధాలు యేర్పడినవి.

సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ల పదవులు

పంచాయతీ సమితులలో

యథాతథంగా వుంచుటకు

రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్ర 11

పంచాయతీ సమితుల్లో సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ల పదవులను యథాతథంగావుంచుటకు రాష్ట్రప్రభుత్వం నిశ్చయించింది.

రాష్ట్రప్రభుత్వం తీసుకొన్న యీ నిర్ణయంపట్ల తమ హర్షాన్ని వెల్లడిస్తూ శ్రీ వి. వి. రాఘవాచారిఒకప్రకటన చేశారు.

భారతప్రతినిధివర్గం ఢిల్లీప్రయాణం

కరాచి, ఫిబ్రవరి 11

భారతరైల్వేలమంత్రి సర్దార్ స్వర్ణ సింగ్ ఎనిమిది మంది సభ్యులుగల భారత ప్రతినిధివర్గం ఇచ్చట ఇండో పాక్ చర్చలలో పాల్గొని నేటి ఉదయము ఢిల్లీకి వెళ్ళిపోయింది.

వీరికి విమానాశ్రయమువద్ద పాక్ విదేశాంగ మంత్రి ఇడ్ ఎ, భుట్టో వీడ్కోలు ఇచ్చారు

జోగిపేటలో దళపతులకు శిక్షణ

జోగిపేట, ఫిబ్రవరి 11

జోగిపేటలో గత వేల 19 నుండి 24 వరకు దళపతుల శిక్షణ శిబిరము నిర్వహించబడినది. దీనికి (శ్రీ) వామన్‌రావు (వి. డి. ఓ.) ప్రారంభోత్సవము చేసిరి. ఈశిక్షణ శిబిరానికి పరిసర గ్రామాల నుండి 85 మంది హాజరయిరి. దళపతుల శిక్షణకు అయి ఖర్చులనుపంచాయతీలు భరించి వి. జిల్లాధికారులు దళపతులుగా శిక్షణ పొందవచ్చినవారి నుద్దేశించి వుపన్యసించిరి.

(మా. వి.)

రాష్ట్ర జనయతుల్ ఉలేమా సంస్థ రద్దు

హైదరాబాదు ఫిబ్ర 11

జనయతుల్ ఉలేమా రాష్ట్రశాఖకు గత వేల 81 వ తేదీ లోగా యెన్నికలు జరుగని కారణాన యీ నెల 1 వ తేదీ నుంచి రద్దు అయినట్లు తెలుస్తున్నది.

రైలు క్రిందికివచ్చి ముగ్గురు ప్రయాణీకుల మరణం

స్టేషన్ సిబ్బందిపై ఉద్రిక్త ప్రజల దాడి

కలకత్తా, ఫిబ్రవరి 11

ఇక్కడికి 7 మైళ్ల దూరంలోగల బెల్ ఘారియా స్టేషన్ వద్ద రైల్వే లైనును ముగ్గురు దాటుతుండగా వారు రైలుక్రిందకువచ్చి చనిపోయారు.

ప్లాట్ ఫారానికి రెండవవైపు గల రైలుమఎక్కేందుకు ఈముగ్గురు రైలు పట్టాల దాటుతూండగా మరో రైలు వీంమిదినుండి వెళ్లిపోయింది. ఆరైలు ఈ స్టేషన్‌లో ఆగేదికాదు. ఈ సంఘటనపై స్టేషన్‌లోగల ప్రయాణీకులు అక్కడగల కొన్ని స్యాకింగులకునిప్పంటించి డ్యూటీపైగల రైల్వే స్టాఫ్‌పై దాడిచేయబడినారు. స్టేషన్ మాస్టర్ గదిలో జొరబడి టెలిఫోనుమరెడగొట్టారు. ఒక రైల్వే పోర్టర్‌కు గాయాలుతగిలినవి. రైలు డబ్బాల కిటికీలకు గల అద్దాలుకొన్ని ప్రజలు రువ్విన రాళ్ళవల్ల గిలినవి.

పోలీసులువచ్చి వెంటనే పరిస్థితిని అదుపుచేశారు. ఈ సందర్భంగా పది మందిని అరెస్టుచేశారు.

గుల్జారీ కమిషన్ నివేదికపై సంప్రదింపులు

శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల సాంకేతిక మంజూరికి ప్రయత్నిస్తామని ముఖ్యమంత్రి

హైదరాబాద్, ఫిబ్ర 11

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో కృష్ణా-గోదావరి నదీజలాల గూర్చి గుల్జారీ కమిషను సమర్పించిన నివేదికపై చర్చించడానికి కేంద్ర మంత్రి సాహిబ్ మహ్మద్ ఇబ్రాహిం నాయకత్వంలో ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రాంగ ప్రతినిధులు ఈ సాయంత్రం బెంగ్లూర్ నుండి ఇక్కడికి వస్తున్నారు.

ముఖ్యమంత్రి పత్రికాప్రతినిధులకు ఈ విషయాన్ని తెలుపుతూ నదీజలాల వివాదంపై రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయం జగద్విదితమని శ్రీ శైలం జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు పోచంపాడు ప్రాజెక్టులపై రాష్ట్రప్రభుత్వం శీఘ్రముగా క్లియరెన్సు సంపాదించదలుస్తున్నదని అన్నారు.

ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణానికి గుల్జారీ కమిషను అంగీకరించింది. వీని పని ప్రారంభించదానికై సాంకేతిక మంజూరిని త్వరలో ఇవ్వాలని ఈ కేంద్ర ప్రభుత్వాన్ని కోరగలము అని వివరించారు రాష్ట్రముఖ్యమంత్రి. నదీ జలాల వివాదంపై ఇతరరాష్ట్రాలతో ఒక అంగీకారానికి రావడానికి గొప్ప ఇబ్బందులు ఏమీ ఉండవని తాము తలుస్తున్నామన్నారు.

యంలో వినిమయ సహకార స్టోర్సులు యెక్కువ శ్రద్ధతీసుకొంటాయని ప్రజలకు అందుబాటులో వుండే ధరలకు వస్తువులను ప్రజలకు అందచేయటమే లక్ష్యంగా పెట్టుకొని యీ సంస్థలు కృషి చేస్తాయి. (ఎ.ఎస్.ఎస్)

కర్నూలువైద్యకళాశాల

క్లినికల్ రీసర్చిబ్లాకుకు

శంకు స్థాపన

కర్నూల్, ఫిబ్రవరి 11

రోగులతో వ్యవహరించేప్పుడు అధికముగా మానవతను ప్రదర్శించాలని ఇక్కడ డాక్టర్లకు విన్నవుముఖ్యమంత్రి శ్రీ సరితీవరెడ్డి పలహా ఇచ్చారు.

కర్నూలు వైద్యకళాశాలలో విద్యను పూర్తి చేసుకున్న 22 మందిగల రెండవ బట్టకు పై విధముగా ముఖ్యమంత్రి సలహా ఇచ్చారు. ఇక్కడ వీరు ఈకళాశాలయొక్క క్లినికల్ రీసర్చి బ్లాకుకు శంకు స్థాపన చేశారు. ఇది రూ.4 1/2లక్షల వ్యయముతోనిర్మింపబడుతుంది. కర్నూలు అస్పత్రిలో పిల్లలవార్డు నిర్మాణానికి శ్రీమతి చెన్నపెంకమ్మ అనుపాదు రూ.50వేల విరాళ మిచ్చారు.జాతీయ రక్షణ నిధికై ముఖ్యమంత్రికి రూ. 8 వేల కిరిడిఇవ్వబడినవి. స్థానిక వ్యాయామ సంఘము రూ.7500 రక్షణనిధికి ఇచ్చారు.

మూడు ఏండ్ల ఇంజనీరింగు కోర్సు

బి.ఎస్సిలో ఎక్కువ మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకై

మద్రాస్ ఫిబ్ర 11

ఉస్మానియా విశ్వవిద్యాలయ బోర్డు బొంబాయిలో సమావేశమైనప్పుడు బి.ఎస్సి.డిగ్రీని ఎక్కువమార్కులతో తీసుకున్న అభ్యర్థులకు మూడు సంవత్సరాల ఇంజనీరింగ్ కోర్సును చదివే అవకాశాలు కల్పించదవచ్చునని సూచించినదని శ్రీ వెంకటేశ్వరవిశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఎస్. గోవిందరాజులు నాయుడు యిక్కడ తెలిపారు

శ్రీ నాయుడు నిన్న బొంబాయి నుండి ఇక్కడికి వచ్చారు. వీరుఆంధ్ర విశ్వవిద్యాలయబోర్డుసభ్యులు వైద్య ఇంజనీరింగు కోర్సుల కాలాన్ని తగ్గించేందుకు బోర్డు ఎట్టి నిర్ణయాలు తీసుకోలేదని చెప్పారు.

చేలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

భవనానికి ప్రణాళికా మంత్రి

శంకుస్థాపన

వరంగల్, ఫిబ్ర 11

ములుగు తాలూకా చేలాపూర్ గ్రామంలో ప్రాథమికఆరోగ్యకేంద్రానికి రాష్ట్ర ప్లానింగ్ పంచాయత్ శాఖ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి శంకుస్థాపన చేశారు. ప్లానింగ్ మంత్రిఇక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఆహారోత్పత్తిని పెంచాలన్నారు. దేశరక్షణ కార్యక్రమాలలో పరిశ్రమలు సహకరించాలని ప్రభాకపాత్ర వహించాలని కోరారు.

ఇరాక్ నూతన ప్రభుత్వానికి

చురుగుణన

బగ్దాద్, ఫిబ్ర 11

ఇరాక్ మాతృభాషా ప్రత్యామ్నాయ ఇప్పటి వరకు పదిదేశాలు గుర్తించాయి అరబ్ రాజ్యాలు కాక దీనిని గుర్తించినదానిలో యుగోస్లావియా ప్రభుత్వము కలదు.

తిరిగి కలకత్తాలో ఇండో-పాక్ సంప్రదింపులు

మార్చి 9 నుండి 12 వరకు జరుగుతాయని ప్రకటన

కరాచి, ఫిబ్రవరి 11

ఇండియా-పాకిస్తాన్‌లు; కాశ్మీర్ మరియు ఇతర అనుబంధ అంశాలపై కలకత్తాలో మార్చి 9 వ తేదీనుండి 12 వ తేదీవరకు సంప్రదింపుల జరుపుతాయి.

నిన్న ఇక్కడ పాక్ ప్రతినిధి వర్గంతో సంప్రదింపుల పూర్తి చేసుకున్నమీదట భారత ప్రతినిధివర్గనాయకుడు సర్దార్ స్వర్ణసింగ్ ఈ సంగతి తెలిపారు పాక్ ప్రతినిధివర్గ నాయకుడు భూట్టోతో వీరు ఒంటరిగా గంటసేపు సంప్రదించారు. నిన్న ముగిసిన సంప్రదింపులలో కొంత అభివృద్ధి పొందినట్లనవని సర్దార్ స్వర్ణసింగ్ తెలిపారు. భూట్టోగూడ కలకత్తాలో తాము తిరిగి సమావేశం కాగలమన్నారు.

టాక్సీమీటర్ లు పట్టాలు తప్పి 8మంది మృతి

షిమోగా, ఫిబ్రవరి 11

భద్రావతి ఐరన్‌వర్క్స్ టాక్సీమీటర్ లు మూడు పట్టాలు తప్పడంలో 8మందిమరణించారు. మరోపన్నెండుమందికి గాయాలు తగిలాయి.

పదిమీటర్ లలో నున్నపురాయి నింపుకొని టాక్సీము వెళ్ళుతుండగా మధ్యలో అంతర్‌గంగవద్ద మూడు మీటర్ లు పట్టాలుతప్పినవి. గాయపడినవారు భద్రావతివర్క్స్ ఆస్పత్రికి తీసుకపోబడినారు ఐరన్‌వర్క్స్ అధికారులు ప్రమాదస్థలానికి వెళ్ళారు. పోలీసుదర్యాప్తు ఈ సంఘటనపై జరుగుతున్నది.

ఢిల్లీలో త్యాగరాజోత్సవ సభలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

త్యాగరాజోత్సవ సందర్భంగా ఢిల్లీలోని వివిధస్థలాలలో సంగీతసభలు నిన్న జరిగినవి. షణ్ముఖానంద సంగీత సభ శివానంద సంగీత విద్యాలయ తదితరసంస్థల ఆధ్వర్యంలో ఈ సంగీత సభలు ఏర్పాటు చేయబడినవి.

షణ్ముఖానందసంగీతసభ ఏర్పాటు చేసిన శతాబ్ది పారంభోత్సవం చేస్తూ అర్థిశరణు సమన్వయ మంత్రి శ్రీ టి టి. కృష్ణమాచారి త్యాగరాజ కృతులు ఉత్తమసంగీతకళాఖండాలని శాశ్వతమైనవని ఆనందకారకమైనవని వర్ణించారు.

కేరళ రాష్ట్రం పై ముఖ్యమంత్రి స్పష్టీకరణ

తిరువేంద్రమ్, ఫిబ్ర 11

కేరళ రాష్ట్రాన్ని పొరుగు రాష్ట్రాలతో ఏ ఒక్కదానితోను విలీనం చేసేందుకు అధికారికంగా కాని అనధికారికంగాకాని ఎట్టి ప్రతిపాదనలేక ప్రయత్నము జరుగలేదని కేరళ ముఖ్యమంత్రి ఆర్. శంకర్ తెలిపారు.

విస్తృత హైదరాబాదు కేంద్ర సహకార వినియోగ స్టోర్సు

ఈ వేళాఖరునుంచి పనిచేసే

సూచన

హైదరాబాద్, ఫిబ్ర 11

జంటనగరాల పౌరుల అవసరాలను తీర్చుటకై విస్తృత హైదరాబాదు కేంద్ర సహకార వినిమయ స్టోర్సు యీ వేళాఖరుకు హైదరాబాదులో పనిచేయ ప్రారంభిస్తుంది. ఈ సంస్థకు చెందిన కేంద్ర స్టోర్సు హిమాయత్ నగర్‌లోని స్టేట్ బ్యాంకు శాఖ కార్యాలయం యెదురుగావున్న భవనంలో యేర్పాటు చేయబడినది. ఈ స్టోర్సుకు సంబంధించిన 20 శాఖల (స్టోర్సుల) జంటనగరాలలోని వివిధ ప్రాంతాలలో వెంకొల్పబడతాయి. సహకార సంస్థల డిప్యూటి రిజిస్ట్రార్ శ్రీ పి. సుబ్రహ్మణ్యయ్యర్ వినిమయ సహకార స్టోర్సు సర్వాధికారులుగా నియమితులైనారు. ఈ స్టోర్సులో 1లక్ష రూపాయల కలిగిన నేడు పర్యాటు చేయబడినదివి క్రిపరంగాఒక్కొక్కరు వందచేర్లవరకు తీసుకోటాకి వీలున్నవి. సేరుధనము చెల్లించి స్టోర్సులో సభ్యులుగా చేరతలచినవారు స్టోర్సు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను సంప్రదించవచ్చు. ఇప్పటికే స్టోర్సులో 1600 మందిని సభ్యులుగాచేర్చి తద్వారా సొసైటీకి రూ. 40 వేలు సేరుధనం వసూలు చేయటం జరిగింది. ఈ స్టోర్సులో

హైద్రాబాద్-ఎ

405.4 మి (740 కిలోసై)

బుధవారం ఫిబ్రవరి 13

ఉ. 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని, 6-55 మా కిముత్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 విజయవాడవలె, 7-30 హిందూస్తానీగీతం, 7-45 రైసాబేగం ఖయాల్, 8-00 అం.వా. 8-15 ఎం. ఎ. సుందరం: వేణువు. 9-00 ప్రసారసమాప్తి.

మ: 11-40ఉన్నత పాఠశాలలకు; 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1-00 మహిళా సమాజం, 1-30 రైసాబేగం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-30 హైదరాబాద్ బి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 కన్నడ శ్రోతలకు 7-00 తె-వా, 7-15 అచార ప్రచారి: ప్రసంగము (హిందీ). 7-30 ఉ-వా, 7-45 పుస్తక సమీక్ష (ఉర్దూ) 8-00 అ మోఘ వాక్కు నాటిక (మద్రాస్ నుండి రిలే) 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-45 ఆంగ్లములో ప్రసంగము 8-55 ప్రస్తుతాంశం. 9-00 ఆర-వా, 9-15 ఆంగ్లంలో, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-45 సుగం సంగీత్, 10-00 రైసాబేగం: ఖయాల్. 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (8365 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 వర్తమాన సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 వర్తమాన సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 శాస్త్రీయ సంగీతం, 12-30 హైదరాబాదు ఎ వలె, 2-00 వాతావరణ సూచన, ఎమ్. ఎ. సుందరం: వేణువు. 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 శాస్త్రీయ సంగీతము, 8-00 హైదరాబాద్ ఎ వలె, 10-00 సంగీతామృతం, 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మి (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 దేశభక్తిగీతాలు, 7-30 నేతిశ్రీరామ శర్మ, 8-00 ఆం-వా, 8-15 హైదరాబాద్ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ: 11-30 రాష్ట్రగానము, 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే). 12-10 భారత దేశము దైవభూతము, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే) 1-30 లలితకంగీతం: ఎం.రామస్వామి 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, వర్తమాన సమాప్తి.

సా: 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 నాటిక (హిందీ), 7-45 రణదురుధి సంగీత రూపకము, 8-00 అమోఘవాక్కు నాటిక (మద్రాస్ నుండి రిలే) 8-30 ఢిల్లీ నుండి రిలే 8-45 ప్రసంగం, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఢిల్లీనుండి రిలే, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 లలిత సంగీతం: ఎం రామస్వామి, 10-00 మన్నార్‌గుడి సాయిబి అమ్మాళ్: గోటువాద్యం, 10-35 వాతావరణ సూచన, వర్తమానసమాప్తి.

ఆయుర్వేద- యూనాని కోర్సు ఫలితాలు

హైదరాబాదు, ఫిబ్ర 11

ఆయుర్వేద, యూనాని కోర్సు యొక్క మాడరన్ మెడిసిన్ మెటీరియా మెడికా బి. పి. ఇ. ఎం. పరీక్ష ఫలితాలు ఈ దిగువ ఇవ్వబడినవి:-

ఫస్టు ర్యాంక్ 74వారికంటే కాస్త్రి రావలి.

సెకండ్ ర్యాంక్ 92 ముకుంద్ శుక్లా.

2 6 13 15 16 17 19 20 22 25 28 29 34 35 38 40 41 42 48 48 49 50 51 55 58 58 59 61 62 64 70 72 73 76 79 83 87 89 91 94 96 97 98 99 100 106 111 114 115 116 మరియు 117.

మాడరన్ మెడిసిన్‌లో ఉత్తీర్ణులయినవారు:-

4 5 24 26 39 45 52 53 54 57 61 65 66 68 75 77 84 86 90 93 95 101 102 104 105 108 110 112 113 మరియు 118.

మెటీరియా మెడికాలో ఉత్తీర్ణులయినవారు:-

7 8 9 14 30 46 63 67 78 90 మరియు 85.

ఈనెల 28 నుండి పై కోర్సులలో పస్లి మెంటరీ పరీక్షలు జరుగుతవి.

చెవెళ్ల గ్రామములో రక్షణనిధి వసూలు

(మా. వి.)

చేవెళ్ళ, ఫిబ్రవరి 11

ఆందోలు శాఖా శాఖ చేవెళ్ళ గ్రామమునుండి రక్షణనిధికై 316రూపాయిలు జిల్లాకు (పంచాయతీసమితి)లోగిపీటలో అను చేయబడినవి. పోలీసు పటేలు శ్రీ శివమాణిక్యగారు మాలిపటేలు శ్రీ వాగ్‌సంగప్ప బరందిబ్బగారలు వారికి రావలసిన వేతనములు 90 రూపాయిలు తహసీలునుండి తీసుకొనక రక్షణనిధికి ఇచ్చుటకు వాగ్దానిచ్చినారు.

కాశ్మీర్ ఇండియాలో అవిభాజ్యమైన అంతర్భాగం

ఒక్క అంగుళం భూభాగంగూడా ఇతరులకు వదిలేదిలేదని కాశ్మీర్ ప్రధాని ప్రకటన

గురుదాస్‌పూర్, ఫిబ్రవరి 11

"జమ్మూ-కాశ్మీర్ భారతదేశంలో అవిభాజ్యమైన అంతర్భాగము, యీ రాష్ట్రపు జమ్మూ - కాశ్మీర్ ప్రజలు మీనమా మరెవరూ విడదీయలేరు" అని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులామ్ మహమ్మద్ పేర్కొన్నారు.

ఇక్కడికి 20 మైళ్ళదూరములో గల పఠాన్‌కోట్‌లో జరిగిన బహిరంగ సభలో నన్న ప్రసంగిస్తూ ఎట్టి పరిస్థితులను ఎదుర్కొనవలసి వచ్చినా సరే కాశ్మీర్ ప్రజలు భారతదేశములోనే ఉండి జీవించగలరు. అనువుల భాయగలరు అని అన్నారు బక్షీ గులామ్ మహమ్మద్.

కరాచీలో జరుగుతున్న ఇండియా-పాకిస్తాన్ సంప్రదింపుల ప్రస్తావించి కాశ్మీర్ భూభాగములో ఒక్క అంగుళమైనా వదలుకోవడానికి అంగీకరించమన్నారు బక్షీ గులామ్ మహమ్మద్.

రైవా భారత దేశముపై జరిపిన దురాక్రమణను ఖండిస్తూ ఈ దురాక్రమణ ఖాళీచేయడానికు విశ్రమించమని ప్రజలు శపథం చేయాలనికోరారు.

అభివృద్ధి పథకాలపై ఖర్చును పెంచాలన్న కొందరి సూచనల విమర్శిస్తూ అభివృద్ధి ప్రణాళికలు అవసరమని వాటివల్లనే ఉత్పత్తి మన రక్షణ శక్తిని పెంపొందించుకోవచ్చునన్నారు.

బంగారంపై కంట్రోలు నిబంధనలు

సవరించాలని మహబూబ్‌నగర్ జిలా స్వర్ణకారుల విజ్ఞప్తి

మహబూబ్‌నగర్, ఫిబ్ర 11

మహబూబ్‌నగర్ జిల్లా స్వర్ణకారుల సంఘ సమావేశం గత నెల 30వ తేదీన శ్రీ కె వీరబోయయ్యారాయులుగారి అధ్యక్షతన ఇక్కడ జరిగినది. బంగారు కంట్రోలువల్ల దేశములో స్వర్ణకారులకు సంభవించిన కష్టనష్టాలను గురించి శ్రీ మురుమళ్ళ పాపాచార్యులు విపులముగా ప్రసంగించిరి. శ్రీ రామ్మూర్తి శ్రీ యన్. వెంకటాచార్యులుగూడా మాట్లాడినారు. సభలో కొన్ని తీర్మానములు ఆమోదించబడినవి.

కేంద్ర ప్రభుత్వము జరిగారంపైన విధించిన కంట్రోలు నిబంధనలవల్ల స్వర్ణకారులకు పృథివీపరిస్థితులు తీవ్రమైన కష్టనష్టాలకు లోనుకావడము జరిగినది. ఉపరిస్థితి ఇంకా ఇలాగే ఉంటే స్వర్ణకారుల బ్రతుకు విపరీతము కావడము అంగవచ్చునే అందోళన కలుగుతూ ఉన్నది. ఇలాంటి పరిణామము సంభవించక పూర్వమే కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు గొడ్డుబోర్డు ఈవిషయమ సామంజస్యతతో విచారించి కంట్రోలు నిబంధనలు తగు విధంగా సవరించవలసిందిగా కోరుతున్నాము. తెలంగాణా ప్రాంతములో అవసరమైన మేలిమి బంగారముతోనే ఆభరణాలు చేయించుకునే అలవాటు ఉన్నది. పని వారుకూడా మేలిమి బంగారముతోనే ఆభరణాలు చేసే అలవాటు పడివారు. అందువల్ల 14 కాంట్ల బంగారముతో ప్రజలు చేయించరు; పనివారు చేయలేరు. ఇలాస్థంభించిపోయినప్పుడు పని ఉడడము అసంభవము. అందువల్ల 18 కాంట్ల వాడమునకు ప్రభుత్వం అనుమతిస్తే పనివారికి పనిచేసుకొనే అవకాశము కలగవచ్చునని విశ్వాసము ఉన్నది.

ఎలాగైనా ఈ బంగారు కంట్రోలు మూలముగా భవిష్యత్తులో అధికవ ఖ్యాతులకు పని ఉండే అవకాశము లేదు. కనుక అలాంటి నిరుద్యోగులకు దేశములో అనేక పారిశ్రామిక సంస్థలలోనూ ఇంకా తదితర రక్షణ పరిశ్రమల కర్మాగారములలోను పనివసతి కల్పించి నిరుద్యోగ నివారణకువత్వరచర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాము. ఈలోపున నిరుద్యోగులైన స్వర్ణకారకుటుంబాలకు తక్షణసహాయ కార్యక్రమాలను నిర్వహించవలసిందిగా ప్రభుత్వం వారిని కోరుతున్నాము. ప్రభుత్వము వారు విధించిన బంగారు కంట్రోలు నిబంధనలు దేశప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని వాటి విహృదయపూర్వకముగా పాటించగలమని హామి ఇస్తున్నాము.

అఖిలభారత హస్తకళల సంఘ రాష్ట్రశాఖ తీర్మానం

అలిండియా ఆర్టు అండ్ క్రాఫ్ట్స్ అసోసియేషన్ రాష్ట్రశాఖ కార్యవర్గ సమావేశము సంఘ అధ్యక్షులు శ్రీ డి. ఎస్. ప్రకాశరావు అధ్యక్షతన ఈ నెల 2, 3 తేదీలలో కాకినాడలో జరిగింది. శ్రీ డా: వి. ఎస్. అప్పారావు (కొవ్వూరు) శ్రీ వి. వి. రాజు (పిఠాపురం) శ్రీ పెదగాడ ముత్యం (రాజమండ్రి) శ్రీ పెదగాడ వీరాచారి (రాజమండ్రి) శ్రీ అరాద్యుల అప్పారావు (భీమవరపు) కోట విశాఖజిల్లా యువజన కాంగ్రెసు జనరల్ సెక్రటరీ) శ్రీ కాకాణిల సూర్యనారాయణ శ్రీ నిలకాటి ప్రభృతులు చర్చలలో పాల్గొనిరి. బంగారు కంట్రోలు నిబంధనవల్ల దేశములో స్వర్ణకారుల కేర్పడిన సంకట పరిస్థితులను సమగ్రముగా చర్చించిన అనంతరం ఒక తీర్మానమును ఏకగ్రీవముగా ఆమోదించింది. అనంతరము కార్యదర్శి శ్రీ జి. వి. బ్రహ్మాచారి వందన సమర్పణతో సమావేశము ముగిసినది.

శబ్దఉత్పత్తి శతకము ఆవిష్కరణోత్సవము

గుడివాడ, ఫిబ్రవరి 11

ఫిబ్రవరి 8వ తేదీసాయం తం స్థానిక శ్రీ వెంకటేశ్వర కళామందిరములో విద్వాన్ శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావు రచించిన శబ్దఉత్పత్తిశతకము మూడవభాగమునకు ఆవిష్కరణోత్సవము జరిగింది.

డాక్టరు శ్రీ ఆడుసుమిల్లి నారాయణరావు సభకు అధ్యక్షతవహించారు. శబ్దఉత్పత్తి శతకము విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుంది అని అధ్యక్షులు పేర్కొంటూ శబ్దఉత్పత్తిశతకం మూడవభాగమును ఆవిష్కరించారు.

సభజయప్రదముగా జరుగగోరుచు శ్రీరాం వీరబ్రహ్మకవి, కంచరపాండురంగశర్మ, డి. ఎలిసాగార్లు పంపిన సందేశములను శ్రీ యన్. పాండురంగారావు చదివారు.

కవిశేఖర శ్రీ కాకాని నరసింహారావు ప్రశంసావద్యములను పఠించారు. శ్రీ వేదములాపు ప్రభువు, శ్రీ పి-రామమూర్తి, శ్రీ కోట పద్మనాభం ప్రభృతులు సభలో ప్రసంగించారు.

శతకప్రణేత శ్రీ కోగంటిదుర్గామల్లికార్జునరావు వందన సమర్పణ చేశారు.

ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి భాకాశ్రీరంగల్ సందర్శన

వరంగల్, ఫిబ్రవరి 11

నిన్న శాకాశ్రీరంగల్ - పాత్రికుడు ఆంధ్రప్రదేశ్. మర్యాదను బట్టి మెంబర్ శాసనసభల స్పీకర్లు సందర్శించారు. భారత ఇంజనీర్ల యీ నిర్మాణాన్ని వారు ప్రశంసించారు.

దుబ్బాక బ్లాక్‌లో ప్రగతికార్యక్రమాలు

చురుకుగాసాగాలని సమితిసభ్యుల విజ్ఞప్తి

సిద్దిపేట, ఫిబ్రవరి 11

దుబ్బాకలో జిల్లా కలెక్టర్ సి.ఎచ్. శాస్త్రిగారి అధ్యక్షతన స్థానికసమితి సర్వసభ్య సమావేశము గత నెల 30వ జరిగినది. ఈ సమావేశమునకు సమితి అధ్యక్షుడగు సోమేశ్వరరావు యం. ఎల్. ఏ. అధ్యక్షతవహించిరి. దీనిలో జిల్లా శాఖాధికారులందరూ పాల్గొనిరి సమితి బ్లాకులో అపేక్షములయిన అభివృద్ధి కార్యక్రమములను గురించి చర్చలు జరిగినవి.

చర్చల వివరాలివి:

గతంలో ఎలక్ట్రిక్ డిపార్టుమెంటు వారు కావులకొరకు మంజూరు చేసిన ఎలక్ట్రిక్ మీటరులను త్వరలో అందజేయునట్లు శ్రద్ధ వహించవలసిందని కలెక్టర్‌గారు హామీ నిచ్చిరి. వ్యవసాయమునకు తగిన రసాయనిక యెరువులు రైతులకు సరిగా అందుబాటులో లేనందున వాటిని అందజేయుటలో కొన్ని నిబంధనలను తొలగించి స్థానిక వ్యవసాయ శాఖాధికారుల దృష్టికి తెచ్చిరి. ఘంపల్లి గ్రామములోని 150 యెకరముల భూమిలో సరియగు పంటలు పండనందున రాష్ట్రవ్యవసాయశాఖకు ఆ భూమిలోనిమట్టిని పరిశీలనకై పంపియుండిరి. దానిఫలితము యింతవరకు తెలియనందున త్వరలో ఆ ఫలితము తెప్పించునట్లు గట్టిచర్యలు తీసికొనుటకయి పశు సంరక్షణమున సరియగు సుందులు సకాలమునకు అందక పశువులు నష్టపడుచున్నవి. ఇట్టి అవాంతరమును అరికట్టుటకై తగినచర్యత్వరలో తీసికొనుటకై సభ్యులు నిశ్చయించారు.

బ్లాకులోని చెరువులు, కుంటలు, వాని తూములు బాగు చేయుటకయి డబ్బు కేటాయించబడినప్పటికిని, ఇంతవరకు పరిపూర్ణ మరమ్మత్తులు జరుగలేదని దానివలన సకాలమునకు నీరు అందక పంటలు పండక నష్టము వచ్చుచున్నదని సమావేశములో సభ్యులు పేర్కొంటూ వీటి మరమ్మతు (కార్యక్రమము)ను త్వరలో చెయించాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతము సరిగా లేనందున వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాధ్యత వహించి, హాజరు శాతము పెరుగుటకై సర్ పంచ్‌లు వీరికిచేదోడు వాదోడుగానుండి కృషి చేయవలయునని సమావేశంలో సూచించబడినది. జిల్లా పరిషత్ కార్యాలయమున పాఠశాలయొక్క భవన నిర్మాణమునకై ఉంచిన డిపాజిట్టును భవన నిర్మాణము జరిగిన గ్రామములకు త్వరలో డిపాజిట్లు ఇచ్చుటకు తీర్మానించబడి జిల్లా పరిషత్ అధికారుల దృష్టికి తీసుకొనబడినది.

జాతీయ రక్షణ నిధికై బ్లాకుకు కేటాయించబడిన 70 వేల రూపాయలు పూర్తిగా వసూలుకానందున సభవారు విచారము వెలిబుచ్చుచు ధనము పూర్తిగా వసూలు ఇతోధికంగా వసూలు పడవలసినదిగా సభవారు సర్‌పంచ్‌లను ఈ విషయమున విశేషముగా శ్రద్ధ వహించవలయునని కోరిరి. వందన సమర్పణతో సభ ముగిసినది.

సింగరేణి కాలరీస్ వాగెన్ అవసరాలు

మున్ముందు రోజుకు 800 వరకు పెరిగే అవకాశం

విజయవాడ, ఫిబ్ర 11

సింగరేణి కాలరీస్ బొగ్గు గనులకయి కావలసిన రైల్వే వాగన్లసంఖ్య మూడవ ప్రణాళికాంతానికి రెండింతలు కాగలదని కేంద్ర రైల్వేల ఉపమంత్రి ఎస్. వి. రామస్వామి ఇక్కడ తెలిపారు.

నిన్న ఉదయం వీరు కొత్తగూడెం వెళ్ళి సింగరేణి కాలరీస్ వాగెన్ అవసరాల గ్రహించారు. ప్రస్తుతము ఈ కాలరీస్ గనుల్లో ఏటా మూడు మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతున్నదని మూడవ ప్రణాళికాంతానికి ఈ ఉత్పత్తి ఆరు మిలియన్ టన్నులకు పెరగగలదని శ్రీ రామస్వామి సూచించారు.

ఇప్పుడు ఈ గనులకయి రోజుకు 75 వాగెన్లఅవసరం ఉండగా, మున్ముందు రోజుకు 880 వాగెన్‌ల అవసరంకలుగవచ్చు. కాలరీస్‌వద్ద నిర్మించబడే విద్యుచ్ఛక్తిప్లాంటు పూర్తి అవుతే ఈ గనుల బొగ్గు ఉత్పత్తి ఇంకా పెరిగి రోజుకు 800 వాగెన్‌లు కావలసివస్తుంది.

ఇక్కడ నుండి శ్రీ రామస్వామి మద్రాస్ వెళ్ళారు.

శ్రీ యాదగిరి లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవం

భువనగిరి, ఫిబ్రవరి 11

ఆంధ్రప్రదేశ్ నల్లగొండజిల్లా భువనగిరి తాలూకాలో యాదగిరిగుట్టపై వేంచేసియున్న శ్రీ మదళాండకోటి బ్రహ్మాండ నాయకుడును, భక్తజన పారిజాతుండునగు శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి బ్రహ్మోత్సవము శ్రీ శుభకృత్సంవత్సరాల్గుణశుక్ల 2 సోమవారము సరియగు యీనెల 25 నుండి ఫాల్గుణశుక్ల 12 గురువారము మార్చి 2వ తేదీవరకు ఈ దిగువ కార్యక్రమముల ప్రకారము అతి వైభవముగా జరుపబడును.

ఫిబ్రవరి 25వ తేదీ స్వస్తి వాచనము సాయంత్రం అంకురార్పణము 26వ తేదీ ధ్వజారోహణం సా: శ్రీరిపూజ దేవతాహ్వానం హావభాదంభం, 27వ తేదీ హవనం ఉత్సవం సా: శేష వాహన సేవ, 28వ తేదీ హవనం ఉత్సవము సా: హవనం హంసవాహనసేవ, మార్చి 1వ తేదీ హవనం ఉత్సవం సా: హవనం హనుమద్వాహన సేవ, 2వ తేదీ హవనం ఉత్సవం సా: సింహవాహనసేవ, 3వ తేదీ హవనం ఉత్సవము సా: హవనం అశ్వవాహన సేవ ఎదుర్కోళ్లు, 4వ తేదీ హవనం హనుమంత సేవ సా: హవనం గజవాహన సేవ రాత్రి తిరుకల్యాణం, 5వ తేదీ హవనము వెండి గరుడసేవ సాయంత్రము హవనం రాత్రికి విమానంధ్వజోత్సవము, 6వ తేదీ హవనం పూర్ణాహుతి చక్రతీర్థ సేవ మరియు భూరి సంభావన విశ్వత్సూజ సాయంత్రం దోపు ఉత్సవము శ్రీపుష్పయాగం దేవతాపివర్జనం రాత్రి శృంగారడోలోత్సవము, 7వ తేదీ శతఘటాభిషేకము.

ఫాల్గుణశు:4బుధవారం ది.27-2-62 నుండి శు: 7 శనివారము ది. 2 3-62 వరకు వేదాధ్యయనం, విద్వద్గోష్ఠి, కవిసార్వభౌమ మరియు పారాయణాదులు జరుగును. ఫాల్గుణ శు: 8 ఆదివారం 3-3-63 నుండి శు: 11 బుధవారం 6-3-63 వరకు సుప్రసిద్ధ విద్వాంసుల సంగీత నృత్యగాన సభలు హరికథాకాలక్షేపములు మొదలగునవి జరుగును.

భానాపూర్‌లో గ్రామీణ వాలంటీర్ల శిక్షణ శిబిరం

ఆదిలాబాద్, ఫిబ్రవరి 11

భానాపూర్ లో గ్రామీణ వాలంటరీ దళ సభ్యుల శిక్షణ పోలీసు కచ్చేరిలో యిటీవల జరిగినది ఈదళసభ్యుల శిక్షణ నిమిత్తం 80 మందికి పైగా వచ్చివారు. ఈ శిక్షణ కాలములోని ఖర్చులు ఆయా గ్రామ పంచాయతీలే భరించినవి వీరిశిక్షణ తదుపరి ఆయా దళసభ్యులకు ప్రతిగ్రామంలో వాలంటరీ దళం యేర్పడడానికి తగునియమాలు తెలిపి ఆదరాలకుచిన్న చిన్న "బ్యాచ్‌లు" జరిపారు ప్రతి దళసభ్యుడికి 90 మందికి శిక్షణ నివ్వాలనియు తెలిపి వారి నిమిత్తం ఆ బ్యాచ్‌లు ఇవ్వాలని తెల్పిరి ఈ దళసభ్యుల పర్యవేక్షణకు భానాపూర్ పోలీసుసబ్ ఇన్స్పెక్టర్ గారు చూడవలెను ఈదళం మొత్తం జాలూకాలో 5000 లకు పైగా కలదని తెలియుచున్నది. ఇదికాకనిర్మల్ బెల్లంపల్లిల్లో రైఫిల్ శిక్షణ యేర్పాట్లు జరుగుచున్నవి.

బీడి ఆకుల వేలము ప్రకటన

ఇందుమూలముగ తెలియజేయడమేమనగా ఫారెస్టు కంట్రాక్టు రూల్సు మరియు వేలము ప్రకటనల నిబంధనల ప్రకారము ఆదిలాబాదు జిల్లా నిర్మల్ ఫారెస్టు డివిజన్‌లోని బీడి ఆకుల వేలము 1962 కొరకు ఫిబ్రవరి 18వ తేదీన ఉదయము 10 గంటల నుండి డివిజన్ ఆటవీ శాఖ కార్యాలయపు వేలము హాలులో బహిరంగముగా జరుపబడును.

పి. ఎ. ముఖేడ్‌కర్
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్
నిర్మల్.

రు. 1కోట్లుదాటగలవని ముఖ్యమంత్రి ఆశ

హైదరాబాద్, ఫిబ్ర 11

ఈ వేలాకరకు జాతీయ రక్షణనిధి నిరాశాలు మన రాష్ట్రంలో రు. 1 కోట్లను దాటగలవని తాము ఆశిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

బంగారం నిరాశాయికాక జాతీయ రక్షణనిధికి ఇస్తేటివారు మంచిరాశిలో రు. 8.5 కోట్లు వసూలయిన.

జుల్ఫేకాశ్మీర్ హారాయిల్

ఉచిత బహుమతి కూపన్ల పథకం

అఖిల భారత పారితోషిక ప్రదర్శనం 1962 నందు నిర్వహించబడియున్నది.

10-2-62 రాత్రి వోజరయిన ప్రేక్షకుల సమక్షంలో డ్రా జరిపి దిగువ నెంబర్లు గలవారు గెలిచినట్లు తీర్మానించబడినది.

బహుమతి	వస్తువు	లక్కీనెం.
మొదటి బహుమతి	రేడియో సెట్ మ్యూజ్ లెస్ (6 వాల్వ్స్)	4796
రెండవ బహుమతి	రేడియో సెట్ (5 వాల్వ్స్)	2429
మూడవ బహుమతి	"	13107
నాల్గవ "	"	8645
ఐదవ "	"	6578

బహుమతుల తీసుకొనేటప్పుడు గెలుపొందిన వారు ఒరిజినల్ కూపన్లు చూపించవలెను. నేటినుండి 15 రోజులలోపు బహుమతులు తీసుకొనవచ్చును.

పూరన్‌దాస్ రన్‌ఛోడ్‌దాస్ అండ్ సన్స్
గుల్జార్ హౌజ్ - హైదరాబాద్-2.
(A. A)

నేడే మహా 2.0 గం. గొప్ప విడుదల

జగపతి పిక్చర్స్:

అన్నపూర్ణ (తెలుగు)

తా: జమున, జగ్గయ్య, గుమ్మడి, గిరిజ, రేలంగి, రమణారెడ్డి.

దర్శకత్వం: వి. మధుసూదనరావు

రాజేశ్వర్ టాకీస్ - (సికింద్రాబాద్)

ఆటలు: 2.0, 7-30, 10-30

నేటి రాత్రి | నేటి రాత్రి

జూపిటర్ పిక్చర్స్:

వాల్మీకి (తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, రాజసులోచన, రఘురామయ్య, లీలావతి, పద్మనాభం, మీనాకుమారి, రాజనాల, కాంతారావు.

దర్శకత్వం: సి. ఎస్. రావు. సంగీతం: ఘంటసాల.

సాగర్-హైదరాబాద్ మనోహర్-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 7-30, 10-45

రాజరాజేశ్వరి-వరంగల్ అశోక్-నిజామాబాద్

—తుస్టిండియా విడుదల.

మాయా సబ్బు వాడిన మీకు ఆహ్లాదము కలుగును

మాయా

మృదువు మరియు
సమృద్ధియుగు
నురుగు నున్ని
తమగు
పరిమళముగల
మాయా

ఇండియన్ ప్రెస్ ఇన్‌స్టిట్యూట్ గోష్ఠి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

1969-78లో భారతదేశ కార్మికుల అవసరాలు అను అంశంపై ఆదురోజుల పాటు ఇక్కడజరగే గోష్ఠిలో భారత మరియు విదేశాలకు చెందిన 3 మంది సీనియర్ జర్నలిస్టులు పాల్గొంటారు. ప్రెస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఈ సెమినార్‌ను జరుపుతున్నది. ఈగోష్ఠి చివరిరోజు కార్యక్రమంలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తారు. ఈగోష్ఠి యొక్క కొన్ని సమావేశాలకు ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్ హాజరవుతారు.

న్యూ సైన్సు కాలేజి

వారాయణగూడ,

హైద్రాబాద్- (ఆం. ప్ర)

ప్రకటన

రసీదుల నెంబర్లు: 10782 నుండి 10800 (రెండు కలిపి) యున్న రసీదు పుస్తకం పోయినందున అట్టివి చెల్లవు. యీ నెంబర్లు కలిగినట్టి రసీదులు ఎవరయిన యిచ్చియెడల అట్టి వాటికి కాలేజీకి బాధ్యత వుండదు.

ప్రిన్సిపాల్

పొదుపుద్వారా రక్షణ కృషికి దోహదం

తృతీయ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమయినప్పుడు దాని అమలుకు వనరులు సమకూర్చేదుకు పెద్దఎత్తున దేశవ్యాపిత యత్నం జరగాలని అందరూ అనుకున్నదే. దేశ ఉత్తర సరిహద్దులలో ఏర్పడిన ప్రమాదం దృష్ట్యా, మనం యిప్పుడు అభివృద్ధికేగాక, రక్షణకృషికి కూడా వనరులు సమకూర్చుకోవలసి వచ్చింది. ఈవనరు లేమిటి? వాటిని అభివృద్ధి కృషికీ, రక్షణకృషికీ ఏవిధంగా వినియోగించుకోవాలి?

ఇప్పుడు కావలసిందల్లా ఎక్కువ సొమ్ముఅని చాలామంది అనుకుంటూ వుంటారు. అదినిజమే. అయితే సొమ్ము అంటే ఏమిటో మనం తెలుసుకోవాలి. అభివృద్ధి కృషికీ, రక్షణ కృషికి కావలసింది కరెన్సీనోట్లు కాదు. అకరెన్సీ నోట్లుయిస్తే వచ్చే వరుకులు. మరి లోతుకుపోతే. మన ప్రణాళికా పథకాలకు కావలసింది డబ్బుకాదు. సిమెంటు, ఉక్కు, యంత్రాలూ, సాధన సామగ్రులూ, వాటిని నడిపేందుకు అంగబలం-యివి మనకు కావలసినవి. అలాగే, మన సాయుధ దళాలకు అవసరమైనవి ఆయుధాలూ, మందుగుండు సామానేగాక, ఆహార పదార్థాలూ, వసతి, వస్త్రాలూ, ఇంధనాలూ, రవాణాసాధనాలూ, యితర సాధన సామగ్రులూను.

వాడకం తగ్గింపు

అభివృద్ధి కృషికేమి, రక్షణ కృషికేమి యీవనరుకులన్నీ మన వ్యవసాయ క్షేత్రాలూ, ఫ్యాక్టరీలూ సరఫరా చేయవలసిందే. మనశక్తికి లోబడి కొన్ని వరుకులను దిగుమతి చేసుకుంటాం. ఈవ్యవసాయ క్షేత్రాలూ, ఫ్యాక్టరీలే మన దైనందినావసర వస్తువులను కూడా సప్లై చేస్తాయి. వాటి ఉత్పత్తిని పూర్తిగా మనమే వాడుకుంటే, అభివృద్ధి కృషికిగాని, రక్షణ కృషికిగానీ ఉగినంతవరుకు లభ్యమవదు. మన రక్షణకృషికి యితోధికంగా వనరులు సమకూరించవలసిరావలని మనం అనుకుంటే, తదనుగుణంగా మనవాడకాన్ని తగ్గించుకోవలసి వుంటుంది.

ద్రవ్యోల్బణం

వాడకాన్ని తగ్గించే మార్గాలలో హీనమైనది ద్రవ్యోల్బణం. అంటే ప్రభుత్వం ఎక్కువగా కరెన్సీనోట్లను ముద్రించి, ఖర్చుకు పెట్టుబడి సమకూర్చుకోవడ మన్నమాట. ప్రభుత్వమూ ఎక్కువ ఖర్చు పెడుతూ, ప్రైవేటు వ్యక్తులుకూడా ఖర్చు తగ్గించుకోకపోతే ధరలు పెరుగుతాయి. ఇలా ధరలుపెరిగితే, స్థిరాదాయం గల వర్గాలకు చాలాదెబ్బ. తమ ఆదాయంలో వాళ్ళు కొనగల సరుకులు తగ్గిపోతాయి. ధరలు పెరగడంతో వ్యాపారస్థులకూ, పారిశ్రామిక దార్లకూ పెచ్చులాభాలు వస్తాయి. అందువల్ల వారికి ధరలు పెరిగినా, నష్టమేమీలేదు. స్వల్పాదాయ, మధ్యాదాయ వర్గాలవారికే పెచ్చు దెబ్బ. ఈఅసమస్థితికితోడు, ద్రవ్యోల్బణం హద్దు దాటితే, ఆర్థిక వ్యవస్థ, ద్రవ్య వ్యవస్థ చితికిపోతాయి. నిజానికి గత రెండు ప్రపంచ యుద్ధాలలోనూ, చాలా దేశాలలో ద్రవ్యోల్బణం వల్ల కలిగిన విషాదం యుద్ధంవల్ల కలిగిన విషాదంతో సమానంగావుంది.

పన్నులు ఎంత పెచ్చుగావున్నా, పన్నులువిధించే ద్రవ్యోల్బణం కన్న శ్రేయస్కరం, వ్యక్తుల వద్దనుంచి ప్రభుత్వానికి డబ్బు బదిలీ అవడంతో పబ్లిక్ రంగంలోగాని, ప్రైవేట్ రంగంలోగాని మొత్తంవ్యయం పెరగదు. ధరలుకూడా సాధారణంగా పెరగవు. పన్నులు చెల్లించేవారికి పన్నులంటే కిట్టదుగాని, ఆర్థిక వేత్తలకు పన్నువిధానం చాలాప్రీతి. పైగా, బీదసజలు పెచ్చుగావున్న ఇండియావంటి దేశంలో పన్నులు వేయడానికి ఆస్కారం తక్కువ.

ఈకారణాల వల్లనే భారత ప్రభుత్వం చిన్నమొత్తాల పొదుపు ఉద్యమానికి ప్రత్యేక ప్రాముఖ్యమిస్తోంది. అందరికీ, డబ్బు నిలవ చేసుకోవాలనే వుంటుంది. నిరుపేదలలో సైతం ఆకోరిక వుంటుంది. రేపు అన్నరోజుకి కొంతవెనక వేసుకుందామనుకుంటారు. డబ్బు ఆదాచేయడంవల్ల వాడకం తగ్గుతుంది. అభివృద్ధి కృషికీ, రక్షణ కృషికీ పెట్టుబడి లభిస్తుంది.

మొదట రెండు పంచవర్ష ప్రణాళికల మొత్తం వ్యయంలో చిన్న మొత్తాల పొదుపుఉద్యమం ద్వారా యించుమించు పదిశాతం సొమ్ము లభ్యమయిందంటే అది హర్షించతగ్గ విషయమే. ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో సొమ్ము ఆదాచేయడం మరీ అవసరం. అలా ఆదాచేసిన సొమ్ముమ రక్షణ సర్టిఫికేట్లలో మదుపు పెట్టాలి. అన్ని పోస్టాఫీసులలోనూ యీసర్టిఫికేట్లను అమ్ముతారు.

చిన్నమొత్తాల పొదుపుఉద్యమం ప్రధానముగా స్వల్పాదాయ వర్గాల వారికే ఉద్దేశించబడింది. సాలుకు ఏవో కొద్దిరూపాయలు మాత్రమే ఆదాచేయగలిగినవారు సైతం ఆమొత్తాన్ని పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకులో దాచుకోవచ్చును, లేదా బహుమతి బాండులూ, జాతీయరక్షణ సర్టిఫికేట్లూ, రక్షణడిపాజిట్ సర్టిఫికేట్లు కొనవచ్చును. ఇందువల్ల వారిసొమ్ము భద్రంగా వుండడమే గాకుండా, ఆసాముపై గిట్టుబాటు అయ్యే వడ్డీ కూడా పెచ్చుగా వుంటుంది. బహుమతి బాండులుకొంటే, కొద్ది వడ్డీతో బాటు, పెద్దబహుమతిని పొందే అవకాశం గూడావుంది.

వివిధ ఆదాయ వర్గాలవారికి పనికి వచ్చే వివిధ పొదుపు పథకాలున్నాయి. ప్రతినెలా స్థిరమైన రాబడిగలవారు, నెలనెలా కొంచెం మొత్తం దాచుకునేందుకు వీలుగా గడువు డిపాజిట్ పథకం అమలులోవుంది, 15ఏళ్ళ పన్యూటీ సర్టిఫికేట్లలో కూడా పెట్టుబడి పెట్టవచ్చును.

ఈపథకాలు స్వల్పాదాయ, మధ్యాదాయ వర్గాల వారికే ప్రధానముగా ఉద్దేశించబడినా, అపై వర్గాలవారు కూడా యీపథకాల క్రింద సొమ్ము దాచుకోవచ్చును. చిన్నమొత్తాల పొదుపు ఉద్యమంలో పెట్టుబడి పెడితే, వడ్డీ పైఆదాయపు పన్ను మినహాయించ బడుతుంది.

పొదుపుచేసే అలవాటు అందరికీ అవ్రితే, ధరలు తగ్గుతాయి. ఎందుకంటే సరుకుల వాడకంత, గిరాకీ గిరాకీ తగ్గుతుంది.

తిరుపతి విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం ఫిబ్రవరి 8 న జరిగినప్పుడు కేంద్ర విమానాల మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి స్నాతకోపన్యాసమిస్తున్న దృశ్యం.

ఆసియా - ఆఫ్రికా దేశాలతో ఇండియా ఆర్థికసంబంధాల పెరుగుదల

భారత దేశానికి స్వాతంత్ర్యంవచ్చి నప్పటి నుంచీ ఈ దేశము అనుసరించిన విధానపు ఆదర్శాలలో ఒకటి ఆసియా-ఆఫ్రికా దేశాల మధ్య ఆర్థిక రంగాలలోను ఐకమత్యాన్ని పటిష్ఠం చేయడం. ఆ దేశాలతో ఒక్కొక్క దేశంతో సంబంధాలను పెంపొందించుకోడం, భారత దేశం ఈ విషయానికి మాటలతో గాకుండా క్రియలలో చూపింది. ఈ విషయంలో అర్థికరంగములో చక్కని ఉదాహరణను చూడగల్గుతాము.

ఆసియా-ఆఫ్రికా దేశాలతో వ్యాపార సంబంధాలను అధికం చేసుకోటానికి భారతదేశము ఆదేశాలు ఒక్కొక్క దానితో పరస్పరవ్యాపార, ఆర్థిక ఒప్పందాలను చేసుకుంది. మనకు అవసరమైన వస్తువులను ఆసియా-ఆఫ్రికా దేశాలు ముడి వీలైనంతవరకు దిగుమతి చేసుకోటమే ఈ విధానపు అంతరార్థమైవుంది. ఈ దేశాలలో అవసరంగా వున్న వస్తువులను విక్రయించటానికి గూడా భారతదేశం ప్రయత్నించింది.

ఆసియా-ఆఫ్రికా దేశాల ఆర్థికాభివృద్ధికి సంబంధించిన కొన్ని ప్రధాన మైన విషయాలలో ప్రపంచ సంఘాలలో భారతదేశం అనుసరించిన విధానాలికి ప్రాముఖ్యముంది- శాంతి దేశం ఈ విషయాలను తనకు ఎంత వరకు లాభసాటిగా వున్న పనికాక అభివృద్ధిచెందుతున్న ఆసియా-ఆఫ్రికా దేశాల అవసరాలు, కోరికలకు ఎంత వరకు అవి అనుగుణముగా వున్న వన్న దృష్టితోనే పరిశీలించింది-

కీలక స్థానము

ముడి పెట్రోలియం, ముడిఖనుము, బొగ్గుసారం, మొదలైనట్టి వస్తువులను కొన్నింటిని భారతదేశము ఆసియా-ఆఫ్రికా రాజ్యాలకే ప్రధానముగా ఎగుమతి చేస్తున్నది. వాటి ఎగుమతుల విషయంలో ఆదేశాలు కీలక స్థానాన్ని ఆక్రమిస్తాయి. రాగి, తుత్తునాగం వంటి లోహేతర వస్తువులు తగినంతగా ముడి ప్రతి ఈ ప్రాంతంనుండే చాలవరకు మనకు సరఫరా చేయబడుతున్నది.

ఎగుమతుల విషయము ఆలోచిద్దాము. ఈ ఆసియా-ఆఫ్రికా రాజ్యాలకు వస్త్రాలు, ఆహారధాన్య వస్తువులు, తేయాకును ముఖ్యముగా ఎగుమతి చేస్తున్నాము. తేలిక ఇంజినీరింగ్ వస్తువులు, మందులు, రహస్యనిక వస్తువులు, పాదరక్షలు, అట్టు విద్యుచ్ఛక్తి వస్తువులు, తివాచీలు మొదలైన తయారీ వస్తువులు చాలావాటిని ఇటీవల మనం ఈ దేశాలకు ఎగుమతి చేస్తున్నాము.

ఆసియా-ఆఫ్రికా దేశాలు వాటికి లాభసాటిగా ఉండేట్లు వాటి మధ్య వ్యాపారాన్ని పెంపొందించటానికి అవకాశముందని 1951 డిసెంబర్‌లో న్యూఢిల్లీలో జరిగిన ఆసియా-ఆఫ్రికా దేశాల ఆర్థిక సమావేశములో వివరించబడింది. భారతదేశము విషయంలో ఇది ముఖ్యముగా అనువర్తిస్తుందని చెప్పాలి. వస్తుమార్పిడిపై గాకుండా సాంకేతిక ఆర్థిక సహకార రంగంలో గూడా దీనికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి.

పదిహేను వ్యాపార ఒప్పందాలు

భారతదేశము ఆసియా-ఆఫ్రికా రాజ్యాలతో చేసుకున్న ఒప్పందాలు మొత్తము 15 1958ప్రారంభం నాటికి అమలులో వున్నాయి- సింహళం, ఐక్యఅరబ్ రిపబ్లిక్, ఇరాన్, ఇరాక్, జపాను, జోర్డాన్, నేపాల్, మొరాకో, ట్యునీషియా మొదలయిన దేశాలతో ఈఒప్పందాలు జరిగాయి-

భారతదేశము సింహళం యిటీవల చేసుకున్న ఒప్పందంలో-క్రిందట దీనిపై జరిగిన చర్చలలో కొలంబోలో దీనిపై సంతకాలు జరిగాయి- ప్రధాన లక్షణమేమంటే యూకోట్లు విలువగలిగినట్టి యంత్రాలను, భారీవస్తువులను భారతదేశమునుండి సింహళానికి పంపటము, వాటికి ఆ దేశము దీర్ఘకాల వడ్డీతో డబ్బుచెల్లించడము-

భారతదేశము బర్మా బియ్యాన్ని సంవత్సరానికి కనీసం 150,00టన్నుల చొప్పున పెద్దగా కొనేట్లుగా ఈ దేశం బర్మాతో మూడుసంవత్సరాల ఒప్పందాన్నొకటాన్ని యిటీవల చేసుకుంది- ఐక్యఅరబ్ రిపబ్లిక్‌తో ఈ దేశము చేసుకున్న ఒప్పందము ప్రకారం ఉభయదేశాలు ఒకరికి కావలసిన వస్తువులను మరొకరు సరఫరా చేసుకుంటారు.

ఆసియాదేశాలన్నిటిలోకి భారతదేశం కొలంబో ప్రణాళిక క్రింద ఆ ప్రణాళికలో సభ్యత్వముగల దేశాలకు ఎక్కువగా సాంకేతిక సహాయాన్ని సమకూర్చింది. 1962 జూన్ వరకు భారతదేశం ఆ ప్రణాళికలో సభ్యులయిన యితర దేశాలకు సుమారు 2వేల దాకా సాంకేతిక ఉపకార వేతనాలను శిక్షణ సౌకర్యాలను సమకూర్చింది. దీనికితోడు భారతదేశం నేపాల్ దేశానికి దాదాపు రు. 25 కోట్లదాకా సహాయము చేసింది.

ఆర్థిక సహకారంకొరకు 1959 లో కైరోలో యేర్పాటు చేయబడిన ఆసియా-ఆఫ్రికా దేశాల వ్యవస్థను భారతదేశం జాగాజరపరిచింది. దానిలో ఈదేశం స్థాపక సభ్యత్వము కలిగి ఉంది ఆతరవాత 1960 ఫిబ్రవరిలో కైరోలోను, 1961 డిసెంబర్‌లో ఢిల్లీలోను జరిగిన ఆర్థిక సమావేశాలలోను, కైరోలో 1962 జూలైలో జరిగిన తటస్థదేశాల ఆర్థిక సమావేశంలోను భారతదేశంగొప్పతనాన్ని పరిదర్శించింది.

ఆసియా-ఆఫ్రికా దేశాలకు భారతదేశమియిస్తున్న ప్రాముఖ్యాన్ని అట్టి దానినే న్యూఢిల్లీలో 1947లో జరిగిన ఆసియా సంబంధాల సమావేశం గూడ వివరించింది. 1955 ఫిబ్రవరి నెలలో జరిగిన బాండుంగుసమావేశంలో ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఆసియా-ఆఫ్రికా దేశాల మధ్య ఆర్థిక సహకారము ఉండవలసిన అవసరాన్ని గురించి వివరించారు. అభివృద్ధిచెందుతున్న దేశాల యొక్క కోరికలను తీర్చుటలో సహకరించాలని భారతదేశం కోరుతున్నదని తెలిపారు.

నిబంధనల తొలగింపు

అంతర్జాతీయ వాణిజ్య, సుంకాల ఒప్పంద సమావేశాలలో భారతదేశం ఆసియా-ఆఫ్రికా దేశాల అవసరాల విషయమై వాదించింది.

పారిశ్రామికముగా బాగాఅభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలతో తక్కువగా అభివృద్ధిచెందిన దేశాల వ్యాపారాన్ని పెంచటానికిగాను ఈ దేశము సింహళం, ఐక్య అరబ్ రిపబ్లిక్, ఘనా, ఇర్మా, ఇండోనీషియా, కంబోడియా వంటి 20 దేశాలతో కలిసి యిటీవల సప్తసూత్రి కార్యక్రమాన్నొకదాన్ని సూచించింది. ప్రస్తుతం అమల్లోఉన్న సుంకాలను తగ్గించటంవంటివి ఆకార్యక్రమములో ఉన్నాయి.

ఇటీవల పాశ్చాత్యదేశాలతో ఐరోపా సమష్టి విపణివంటి ప్రాంతీయఆర్థిక సంఘాలు యేర్పడివాయి. ఆసియా-ఆఫ్రికా రాజ్యాల అవసరాలను దృష్టియందుంచుకొని భారతదేశం ఈ సమస్యలను పరిశీలించింది. ఐరోపాసమష్టి విపణివిషయములో ఒకఒప్పందముజరిగినది. ప్రస్తుతం బ్రిటన్‌తో ఇండియా, పాకిస్థాన్, సింహళదేశాలకున్న ఒప్పందాలలో పట్టిమార్పుతేరాదన్న భారతదేశ వాదనను క్రిందటి శామస్వెల్టు ప్రధానమంత్రుల సమావేశంలో పాకిస్థాన్, సింహళం స్థూలముగా బలపరిచాయి.

ముందు సంవత్సరం ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యం క్రింద జరుగనున్న ప్రపంచ వ్యాపారం అభివృద్ధి సమావేశం, ముఖ్యంగా ఆసియా-ఆఫ్రికా రాజ్యాల కృషి ఫలితమేనని చెప్పాలి. అట్టి సమావేశాన్నొకదాన్ని హేర్పాటుచేయాలన్నది మొదటిసారి 1962 లో కైరోలో జరిగిన తటస్థ దేశాల ఆర్థిక సమావేశంలో చర్చించబడింది. ఆతర్వాత 1962 డిసెంబరు 8 వ తేదిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ దాన్నిసమ్మతించింది. ముందు సంవత్సరం ఈసమావేశం జరిగినప్పుడు దానిలో అభివృద్ధిచెందిన దేశాలు-అభివృద్ధిచెందుతున్న దేశాలమధ్య వ్యాపారము విషయమై ఒక స్థిరమైన పద్ధతి రూపొందించబడుతుందిఅభివృద్ధిచెందుతున్న దేశాల ప్రధాన అవసరాలను తీర్చటానికి పద్ధతులు చర్చించబడుతవి.

ది సర్‌సిల్క్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు 6-3-655 సోమాజిగూడ హైద్రాబాద్ (ఆం॥ప్ర)

తేది: 28-1-1969

ప్రకటన

దిగువ నుదాహరించిన విషయముల పరిశీలించుటకై సర్‌సిల్క్ లిమిటెడ్ యొక్క 55 వ వార్షిక సర్వసభ్య సమావేశమును కంపెనీ రిజిస్టర్డు కార్యాలయము ఆఫీసుల్లో 6-3-655, సోమాజిగూడ, హైద్రాబాద్‌నందు 9-3-1969 శనివారం సా॥ 4-0 గం॥ జరుపబడునని ఇందు మూలమున అందరికి తెలియజేయనైనది.

(1) 30-9-1968 తో అంతమైన సంవత్సరానికి కంపెనీ ఆడిట్ లెక్కలు మరియు డైరెక్టర్ల రిపోర్టు పరిశీలించుట.

(2) కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్ యొక్క 123 వ ఆర్టికల్ ప్రకారం రిటైరగుచున్న శ్రీ కమల్‌నాథ్ గయాదీన్ బజాజ్ మరియు శ్రీసిద్ధార్థ కె. లాల్‌భాయ్‌ల స్థానే డైరెక్టర్ల నియామకం.

(3) ప్రస్తుత ఆర్థిక సంవత్సరమునకు ఆడిటర్లను నియమించి ప్రతిఫలం నిర్ణయించుట. ప్రస్తుతం కంపెనీకి ఆడిటర్లుగా వున్న మెసర్స్ ఎస్. బి. బిల్ మోరియా అండ్ కంపెనీ చార్టెడ్ అకౌంటెంట్స్ రిటైరయి తిరిగి నియామకమునకు అర్హులు.

ప్రత్యేకాంశములుగా

(4) కంపెనీ సోల్ ఆమ్మకము ఏజంట్ల నియామకమునకు దిగువ తీర్మానమును పరిశీలించి అవసరమయ్యే మార్పులు చేసి లేక యథా ప్రకారం ఆమోదించుట.

"1968 అక్టోబర్ 1వ తేదినుండి ఆమలుపరచి 5 సంవత్సరములకాలమునకు వైర్మన్‌కే గుర్తింపునకు, సంతకమునకు సమావేశమునకు అందజేసిన డ్రాఫ్టు కంట్రాక్టులోగల నిబంధనలు షరతులపైన కంపెనీ సోల్ అమ్మకపు ఏజంట్లుగా మెసర్స్ తుల్సీదాస్ కపూరియ అండ్ కంపెనీ వారిని తిరిగి నియమించనైనదని ఇందు మూలముగా తీర్మానించబడినది."

కంపెనీ వాటా రిజిస్టర్లు 26-2-1969 నుండి 9-3-69 వరకు రెండు రోజులు కలిపి మూసివుంచబడును.

బోర్డు అనుమతిన

సర్‌సిల్క్ లిమిటెడ్ తరపున

పి. ఎల్. భండారి, కార్యదర్శి

నోటు:- (1) కంపెనీ సభ్యుడు సమావేశమునకు హాజరై వోటు చేయవచ్చును. తన తరపున ప్రాక్సీని నియమించుతో వచ్చును. అట్టి ప్రాక్సీ కంపెనీ సభ్యుడయి వుండనవసరం లేదు

(2) 1956 కంపెనీల చట్టపు 173 సెక్షన్ ప్రకారము కోరబడిన వివరణాత్మకపు జాబితాను కంపెనీ వాటాదార్లకు పంపనైనది.

ది సర్‌సిల్క్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు 6-3-655 సోమాజిగూడ, హైద్రాబాద్ (ఆం॥ప్ర)

తేది 1-2-1969

ప్రకటన

దిగువ ప్రత్యేక తీర్మానమును పరిశీలించి అవసరమయ్యే యెడల మార్పు చేసి లేక యథా ప్రకారం ఆమోదించుటకు సర్‌సిల్క్ లిమిటెడ్ అసాధారణ సర్వసభ్య సమావేశము కంపెనీ రిజిస్టర్డు కార్యాలయము ఆఫీసుల్లో 6-3-655, సోమాజిగూడ, హైద్రాబాద్‌నందు 9-3-1969 శనివారం సా॥ 3-30 గం॥ జరుపబడునని ఇందు మూలమున తెలుపనైనది.

ప్రత్యేక తీర్మానం

"కంపెనీ అసోసియేషన్ మెమొరాండం యొక్క క్లాజు నెం: III (16) యొక్క 7 వ పంక్తిలో "ఆబ్జెక్టు" పదం తరువాత మరియు "ఆర్డ్" పదం లోపున "లేక ఎ రాజకీయ లేక జాతీయావసరములు లేక ఆబ్జెక్ట్స్" అను పదము చేర్చుటచే కంపెనీ అసోసియేషన్ మెమొరాండం మార్పు చేయబడునని తీర్మానించనయినది.

బోర్డు అనుమతిన

సర్‌సిల్క్ లిమిటెడ్ తరపున

పి. ఎల్. భండారి కార్యదర్శి

నోటు:- (1) కంపెనీ సభ్యుడు సమావేశమునకు హాజరై వోటు చేయవచ్చును. తన తరపున ప్రాక్సీని నియమించుతో వచ్చును. అట్టి ప్రాక్సీ కంపెనీ సభ్యుడయి వుండనవసరం లేదు

(2) 1956 కంపెనీల చట్టపు 173 సెక్షన్ ప్రకారము కోరబడిన వివరణాత్మకపు జాబితాను కంపెనీ వాటాదార్లకు పంపనైనది.

తెండర్ నోటీస్ నెం. 17

హైద్రాబాద్, కూకట్‌పల్లి లోని సింథెటిక్ డ్రగ్స్ ప్రాజెక్టుకు దిగువ మదాహరించిన పనుల నిర్వహించుటకు స్టేట్ పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు, రైల్వేలు వెంట్లు పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంట్, ప్రఖ్యాత కంపెనీలలో రిజిస్టరయిన ఎలక్ట్రికల్ కంట్రాక్టర్ల నుండి సీల్డు తెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు విలువ సుమారు	కోరబడిన డిపాజిట్ సొమ్ము	పూర్తిచేయవలసిన గడువు	తెండర్ డాక్యుమెంట్ల ఖరీదు	తెండర్ల అమ్మకం	తెండరు అంగీకరించుటకు అఖరి తేది మరియు సమయం
(1)	కూకట్‌పల్లి టౌన్‌షిప్ ప్రాంతంలో ఫీల్డ్ హాస్టల్‌కు విద్యుత్ వర్కులు.	రు. 69,000/-	రు. 1,500	12-24 నెలలు	రు. 8		

(1) తెండర్లు 26-2-1969 సా॥ 3-30 వరకు తీసుకోబడును.

తెండర్లు 26-2-1969 సా॥ 4-0 గం॥ దిగువవారిచే తెరువబడును.

(2) షెడ్యూలు స్పెసిఫికేషనులలో తెండర్ ఫారములు 11-2-69 నుండి 20-2-69 వరకు ఉ॥ 10-0 నుండి సా॥ 3-30 గం॥ మధ్యన ఆఫీసు పనిరోజులలో అమ్మబడును.

(4) ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్ పంపించగల కంట్రాక్టర్లు మాత్రమే పనికి తెండరు చేయుటకు అర్హులు.

(5) ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు స్టాండింగ్ రూల్స్, స్పెసిఫికేషనుల ప్రకారం పని నిర్వహించవలెను.

(6) కోరబడిన డిపాజిట్ పైకం: ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్ వారిపేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైద్రాబాద్ నందు చెల్లించవలెను. పై వారిపేర డ్రాఫ్టులద్వారా కూడా పైకం చెల్లించవచ్చును. అయితే చెక్కులు అంగీకరించబడవు.

(7) గెలుపొందిన తెండరుదారు ప్రాజెక్టు అధికార్లచే నిర్ణయించబడిన ఫారం ప్రకారం (ఎమ్. డి. ఎస్. ఎస్. లో పేర్కొనబడిన ప్రకారం k-2 ఫారం) అగ్రిమెంటు బాండు పూర్తిచేయవలెను.

(8) ఇయటి ప్రదేశములలో గల కంట్రాక్టర్లు తెండరు ఫారముల కోరే యెడల, తెండర్ డాక్యుమెంట్ల ఖరీదును మణియార్డరు ద్వారా చెల్లించి, రసీదును జతపరచిన దరఖాస్తులు పరైన పైములోవు అందునట్లు పంపవలెను, పోస్టల్ జాప్యాలలో జరిగే ఆలస్యమునకు యీ కార్యాలయం బాధ్యత వహించదు.

ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్

తేది: 24-1-1969
గాంధీభవన్
హైద్రాబాద్-(ఆం॥ప్ర)

(టి. వీర్‌నాథ్‌రాయ్)
ప్రాజెక్టు ఇంజనీర్

హెవీ ఎలక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్

(భారత ప్రభుత్వ నిర్వహణలో)

హెవీ పవర్ ఎక్విప్‌మెంట్ ప్లాంట్, హైద్రాబాద్-దక్కన్.

తెండర్ నోటీస్ నెం. 5/63

హైద్రాబాద్ సమీపమున రామచంద్రాపురంవద్దగల హెవీ పవర్ ఎక్విప్‌మెంట్ ప్లాంటుకు సంబంధించిన దిగువ పనులకు భారత ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రైల్వేలు, మిలిటరి ఇంజనీరింగ్ సర్వీసులలో రిజిస్టరయిన కంట్రాక్టర్లనుండి ప్రాజెక్టు ఇంజనీర్ చే సీల్డు తెండర్లు కోరబడుచున్నవి. తెండర్ డాక్యుమెంట్లు (మార్పుటకు వీలులేనివి) ప్రాజెక్టు ఇంజనీర్ కార్యాలయము. బి-1-174, ఫతేమైదాన్, హైద్రాబాద్-4 (ఆం॥ప్ర) నుండి దిగువ నుదాహరించిన పైకము నగదు లేక మణియార్డరు ద్వారా చెల్లించి పొందవచ్చును. యీపైము ఏ పరిస్థితులలోను వాపసు యివ్వబడదు. తెండర్లు 25-2-1969 సా॥ 14-00 కు ప్రాజెక్టు ఇంజనీర్ చే తెరువబడును.

పని పేరు	అంచనా ఖరీదు	కోరబడిన డిపాజిట్ పైకం	పూర్తిచేయవలసిన గడువు	తెండర్ డాక్యుమెంట్ల ఖరీదు	తెండర్ల అమ్మకం	తెండరు అంగీకరించుటకు అఖరి తేది మరియు సమయం
(1) హైద్రాబాద్ (ఆం॥ప్ర) రామచంద్రాపురం ప్రాంతంలోని హెవీ పవర్ ఎక్విప్‌మెంట్ ప్లాంటు వద్ద 12వ స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి నీటి సరఫరా డిస్ట్రిబ్యూషన్ లైన్ల ఏర్పాటు.	రు. 29,000/-	రు. 580/-	2 నెలలు	రు. 5/-	18-2-69 నుండి 28-2-69 వరకు	25-2-1969 సా॥ 15-00 గం.
(2) 5,000 గ్యాలన్లు పట్టే టవర్ హెడ్ స్టీల్ ట్యాంక్ నిర్మాణం.	13,600/-	272/-	2 నెలలు	5/-	18-2-69 నుండి 28-2-69 వరకు	25-2-1969 సా॥ 15-00 గం.

(సం.) ఎన్. రామారావు
ప్రాజెక్టు ఇంజనీర్.

మనం ఇంతవరకూ దారిద్ర్యనిర్మూలన కృషిలో నిమగ్నులమై వున్నాం. కాని వైనాదురాక్రమణలో దేశ సమగ్రతకు ముప్పు ఏర్పడింది. కాబట్టి ఈఅత్యవసర పరిస్థితిలో దేశానికి ఎలా తోడ్పడగలం అనిచాలామంది అడుగుతున్నారు. వారి ప్రథమ కర్తవ్యం, వాడకం తగ్గించుకోవడం, పొదుపు చేయడమునూ, ఇవిధంగా వారు వాడక తగ్గించిన వస్తువులు మన సైనికులకు ఉపయోగపడతాయి.

ఈవిపత్కర పరిస్థితిలో దేశానికి బంగారం అవసరం బంగారమంటే విదేశమారక ద్రవ్యం. ప్రభుత్వందగ్గర బంగారం వుంటే విదేశాలనుంచి మనకు అవసరమైన ఆయుధాలనూ, మందుగుండు సామానునూ ఖరీదు చేయవచ్చును. మీదగ్గరవున్న బంగారాన్ని, బంగారు నగలనూ యిచ్చి బంగారుబాండ్లు పుచ్చుకుంటే, దేశపు విదేశమారక ద్రవ్యం నిలవలను పెంపొందించ దోహదం చేసిన వారవుతారు.

నేటిమన ముఖ్యకర్తవ్యం పొదుపు చేయడం అలాపొదుపుచేసిన సొమ్మును ప్రభుత్వ పథకాలలో మదుపుపెట్టి, మనందరికీ ప్రియతమమైన మాతృభూమి రక్షణకృషికి చేయూతనివ్వాలి.

శ్రీ ఎల్. కె. ఝా
(పి. ఐ. ఆర్ సౌజన్యంతో)

నేటి రాత్రి

పద్మినీ పిక్చర్స్:

పెంపుడు కూతురు

(తెలుగు)

నిర్మాత దర్శకుడు:
బి. ఆర్. పంతులు

తా: ఎన్. టి. రామారావు, హరినాథ్ రాజు, రేలంగి, రమణారెడ్డి, బాలకృష్ణ, లంకాసత్యం, దేవిక, రమాదేవి, అరుణశ్రీ, మాలతి.

కమల్- హైద్రాబాద్
ఆటలు: 2-30, 7-30, 10-30 గం॥

అలంకార్- సికింద్రాబాద్
ఆటలు: 7-30, 10-30 గం॥

మార్కండేయ- వరంగల్

రోజ్- కరీంనగర్

Edited printed and published by N. Nrahm Reddy M. A for the Golkonda Publication Ltd at Golkonda Printing Press Hyderabad (A. P.)